


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 17 అక్టోబర్ 2025 పేజీలు 14


# డబుల్... అను'గృహమే'దీ.!




- లాటరీ ద్వారా ఎంపిక చేసినా లబ్దిదారులకు అందని ఇళ్లు
- ఏళ్లు గడుస్తుండటంతో భరోసా కోల్పోతున్న లబ్దిదారులు
- ఇందిరమ్మ ఇళ్ల పథకంతో 'డబుల్'వైపు ఆసక్తి చూపని సర్కార్
- జిల్లాలో నిరుపయోగంగా మారిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

**డబుల్‌కు కేటాయించిన భూమి...**

| నియోజకవర్గం | భూమి (ఎకరాల్లో) |
|---|---|
| చేవెళ్ల | 64.06 |
| కల్వకుర్తి | 43.25 |
| ఇబ్రహీంపట్నం | 50.04 |
| మహేశ్వరం | 12.58 |
| రాజేంద్రనగర్ | 9.25 |
| షాద్‌నగర్ | 95.17 |

**డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాల వివరాలు**

| | |
|---|---|
| కేటాయించిన భూమి (ఎకరాలలో) | : 274.35 |
| కేటాయించిన గృహాలు మొత్తం | : 6,777 |
| (గ్రామీణ | : 3977, |
| మున్సిపాలిటీ | : 2,800) |
| మంజూరైన గృహాలు | : 6,645 |
| టెండర్ పిలిచినవి | : 6,175 |
| టెండర్ ఆమోదించినవి | : 2,836 |
| పురోగతిలో ఉన్నవి | : 2,637 |
| పూర్తి అయినవి | : 2,293 |
| లబ్దిదారులకు కేటాయించినవి | : 1,988 |
| మీసేవా ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య | : 97,616 |

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) : ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు సొంతింటి కల నెరవేరడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రెండు పడక గదుల గృహాల కేటాయింపుపై లబ్ధిదారులు భరోసా కోల్పోతున్నారు. నిర్మించిన డబుల్‌బెడ్‌రూమ్స్ లబ్ధిదారులకు కేటాయిద్దామనుకునేలోపే అసెంబ్లీ ఎన్నికలు వచ్చేశాయి. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి రావడం.. రెండు పడకగదుల ఊసెత్తకుండా ఇందిరమ్మ ఇళ్లపథకం తీసుకు వచ్చింది. అధికారంలోకి వచ్చిన తొలి రోజుల్లోనే గ్రామాల్లో ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ఇళ్ల ఇళ్ల మంజూరు కోసం దరఖాస్తులను స్వీకరించి ఇందిరరమ్మ ఇళ్లను మంజూరు చేసింది. కోట్ల రూపాయలు ఖర్చు చేసి నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ప్రస్తుతం నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కొంత మంది లబ్ధిదారులకు కేటాయించినప్పటికీ.. పూరిస్థాయిలో సౌకర్యాలు కల్పించకపోవడంతో లబ్ధిదారులు ఉండటం లేదు. చాలా వరకు నిరుపయోగంగా మారాయి. ప్రారంభించకుండానే పాడైపోతున్నాయి. పిచ్చిమొక్కలు, డంపింగ్ యార్డు మధ్య దర్శనమిస్తున్నాయి.

జిల్లాలో ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తి స్థాయిలో నిర్మాణం జరగలేదు. అరకొర నిర్మించిన ఇళ్లు లబ్ధిదారులకు అందివ్వలేదు. చాల వరకు ఇళ్లు ప్రారంభించనూ లేదు. ప్రారంభించిన ప్రాంతంలో కనీస సౌకర్యాల లేమితో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదు. మిగతా ప్రాంతాల్లో ఇళ్లు ప్రారంభిస్తారన్న భరోసా కూడ లేదు. ఏళ్ల తరబడి డబుల్ బెడ్‌రూమ్ కోసం నిరీక్షణ తప్పడం లేదు. పూడిగుడిసెల్లో, కిరాయి ఇళ్లలోనే మగ్గుతున్న పేదలకు రెండు పడకల

మిగతా 2లో

# అనంత రిసార్ట్‌కి... అనుమతులేవి.?



- గొట్టిముక్క గ్రామానికి రావాల్సిన ఆదాయం పక్కదారి..!
- అనంత రిసార్ట్‌కి ఓ అధికారి అరకొర అనుమతులు జారి
- సుమారు 5 ఎకరాలపై కొనసాగుతున్న రీసార్ట్
- అక్రమ రీసార్ట్ వైపు కన్నెత్తి చూడని అధికారులు
- అధికారుల మౌనంపై అనుమానాలెన్నో...!

వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) : గ్రామాలలో నిధులు లేక పరిస్థితి అగమ్యగోచరంగా తయ్యారైంది. రెండు సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడంతో ఎక్కడి నిధులు అక్కడే ఆగిపోయాయి. ప్రభుత్వం నుండి వచ్చే నిధులు కూడా నిలిచిపోవడంతో పంచాయతీ కార్యదర్శులు ఎన్నో అవస్తులు పడుతున్నారు. రెండు సంవత్సరాల నుండిగ్రామ పాలన మొత్తం పంచాయతీ కార్యదర్శులపై పడడంతో వారు ఎలాగొనెట్టుకొస్తున్న పరిస్థి నెలకొంది. కొన్ని గ్రామాల పరిధిలో కొనసాగుతున్న వెంచర్లు, రీసార్ట్‌లు, ఫామ్ హౌజ్ నిర్మాణ అనుమతులకు వచ్చే ఆదాయం ఆ గ్రామాలకు సమకూరుతుంది. వీటి ద్వారా సమకూరిన ఆదాయంతో గ్రామాలలో వివిధ పనులు, సదుపాయాలు కల్పించేందు తోడ్పాటుగా నిలుస్తున్నాయి. అయితే ఈ మధ్య కాలంలో గొట్టిముక్ల గ్రామ పరిధిలోని వికారాబాద్ నుండి పరిగి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కనే ఓ రీసార్ట్ వెలిసింది. సుమారు 5 ఎకరాలపై అనంత పేరుతో కొనసాగుతున్న ఈ రీసార్ట్‌లో విలాసవంతమైన షెడ్స్, కాటేజ్స్,

మిగతా 3లో

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలి

- ఆకస్మికంగా గుండెపోటు వస్తే సిపిఆర్ ద్వారా ప్రాణాలను రక్షించొచ్చు - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): సిపిఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలని, ఆకస్మిక గుండెపోటుకు గురైన వ్యక్తులకు సకాలంలో సీపీఆర్ చేసి ప్రాణాలను రక్షించవచ్చని, దీనిపై ప్రతి ఒక్కరికీ అవగహన అవసరమని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం ఐడిఓసి సమావేశము హాలు నందు జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సిపిఆర్ (కార్డియో పల్మోనరీ రిససిటేషన్) సిపిఆర్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీపీఆర్ పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి

మిగతా 3లో

# ఇదేం క్యాంటీన్‌రా బాబు.!

- కలెక్టరేట్‌లో నాణ్యత లేని ఆహారం
- ప్రజారోగ్యంతో చెలగాటం
- భుజించే పక్కనే వాష్‌బేషన్
- క్యాంటీన్‌లో కరువైన పరిశుభ్రత
- పట్టించుకోని అధికారులు



అపరిశుభ్రంగా ఉన్న వాష్‌బేషన్

రంగారెడ్డి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) : జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన క్యాంటిన్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఆహార పదార్థాల్లో నాణ్యత ప్రమాణాలు గాలికి వదిలేశారు. ధనార్జనే ధ్యేంగా క్యాంటిన్ నడిపిస్తున్నారు.



కిటకిటలాడుతున్న క్యాంటిన్

పట్టించుకోవాల్సిన అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. దీంతో పరిస్థితి దారుణంగా మారింది. బహుదూరంలో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌కు చేరుకోవాలంటే.. కనీసం సగం రోజు పడుతోంది. తిరిగి వెళదామంటే.. బస్సు సౌకర్యం ఉండదు. వచ్చిన పని అయినా.. కాకపోయినా ఆకలి మాత్రం కాక తప్పదు. బయటకు వెళ్లి ఏమైనా తిందామంటే.. సమీపంలో హోటళ్లు లేవు. దాహమేస్తే కూడా కనీసం తాగేందుకు నీరు దొరకని పరిస్థితి ఉంది. నీరు తాగాలన్నా.. టీ, టిఫిన్, భోజనం,

2లో

# రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలి




తాండూరు, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలి అని ఏఐసీసీ ఇంచార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే పార్టీకి కొండంత అండఅని ఆయన వెల్లడించారు. తాండూరు నియోజకవర్గం స్థాయికి సంబంధించి గురువారం నాడు ముందుగా బషీరాబాద్, యాలల, మండలాలకు, మధ్యాహ్నం తాండూరు టౌన్, తాండూరు రూరల్, పెద్దేముల్, మండలాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమావేశాలు వెంకోబ గార్డన్, శ్రీ కన్వీన్షన్ హాల్‌లల్లో ధూమ్ ధామ్‌గా ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ పార్టీ "సంస్థ గత నిర్మాణజిల్లా స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్ పేరిట సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా

మిగతా 3లో

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌పై ప్రతిపక్షాలకు, పాలకపక్షాలకు చిత్తశుద్ధి లేదు : మేకం మల్లిఖార్జున్



యాచారం, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) : బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే అంశంపై కుట్రపూరితమైన రాజకీయాలు జరుగుతున్నాయని, ప్రతిపక్షం, పాలకపక్షంలోని అగ్ర నేతలే బీసీలకు వ్యతిరేకంగా పావులు కదుపుతున్నారని మేకం మల్లిఖార్జున్ ముదిరాజ్ ఆరోపించారు. గురువారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ... బీసీ సోదరులంతా ఏకమయ్యే సమయం వచ్చిందని, బీసీలపై వివక్ష కారణంగానే 42 శాతం రిజర్వేషన్లను అడ్డుకుంటున్నారని అన్నారు. బీసీలు చట్టసభల్లో అడుగుపెట్టడం ఇష్టం లేకనే పటిష్టంగా లేని హామీలు, నిర్వీర్యమవుతున్న వాగ్దానాలు చేస్తున్నారని అన్నారు. తమ పబ్బం గడుపుకోవడానికి కోర్టులు చెప్తున్నా వినకుండా స్థానిక ఎన్నికల నోటిఫికేషన్ బీసీలకు అనుకూలంగా ఇచ్చి, ఇప్పుడు కోర్టు ఆపుతుందని, తామైతే బీసీలకు అనుకూలమేనని పాలక పక్షం తప్పించుకుంటే, బీసీలకు మేం వ్యతిరేకం కాదంటూనే, రాజ్యాంగ సవరణలను గుర్తు చేస్తూ బీసీల అవకాశాలకు ప్రతిపక్షాలు గండి కొడుతున్నాయని మల్లికార్జున్ ఆరోపించారు.

## ఇదేం క్యాంటిన్‌రా బాబు.!

**మొదటిపేజీ తరువాయి...** కూల్‌డ్రింక్స్ ఇలా ఏది స్వీకరించాలన్నా.. జిల్లా కలెక్టరేట్‌లో ఉన్న క్యాంటినే దిక్కు. దీంతో అక్కడికి వచ్చిన జనాలతో క్యాంటిన్ నిత్యం కిటకిట లాడిపోతుంది. ఇక సోమవారం చెప్పనక్కర్ లేదు. ప్రజాదర్బార్ ఉండటంతో జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వివిధ సమస్యలు కలెక్టరేట్‌కే చేరుకుంటారు. ఇతర రోజుల కంటే ఆ రోజు ఇంకా రద్దీ ఎక్కువగా ఉంటుంది. అక్కడ క్యాంటిన్‌లో ఉన్నదే తినాలి. లేదంటే.. కడుపు మాడ్చుకోవాల్సిందే. క్యాంటింలో ఉన్న ఆహార పదార్థాలకే యమ డిమాండ్. ఈ క్యాంటిన్‌లో కనీస సౌకర్యాలు కూడ లేవు. తిన్న తర్వాత, తినక ముందు చేతి కడుకునేందుకు వాష్‌బేషన్ కూడ సరిగ్గా లేదు. బోజనం చేసే టేబుల్ పక్కనే వాష్‌బేషన్ ఉండటం.. భోజనం చేస్తున్న సమయంలోనే.. వాష్‌బేషన్ వద్ద కాక్ తూ అంటూ ఉమ్మడం.. ముక్కు చీదడం.. వంటివి చేస్తున్నారు. వాష్ బేషన్ నిండి గలీజ్‌గా మారినా.. దానిని ఎవరూ పట్టించుకోవడం లేదు. అక్కడా చేతులు కడుక్కునేందుకు వాటర్ కూడ పెట్టడం లేదు. నిర్వహకుడు డబ్బు సంపాదనపై ఉన్న శ్రద్ధ సౌకర్యాలపై ఉంచడం లేదు. ఫుడ్ కూడా నాణ్యత ఉండటం లేదని ఆరోపిస్తున్నారు. అన్నంలో సొడ కలుపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. తిన్న కొద్ది సేపటికే కడుపు ఉబ్బరంగా ఉంటుందంటున్నారు. వంటల కోసం వాడుతున్న ఐటమ్స్ కూడా నాణ్యత ఉండటం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార తనిఖీలు చేయాల్సిన అధికారులు పత్తా లేకుండా పోయారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి క్యాంటిన్‌లో నెలకొన్న అపరిశుభ్రత, ఆహార పదార్థాల కల్తీని అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## చికిత్స పొందుతూ రోడ్డు ప్రమాద క్షతగాత్రుడి మృతి



కొత్తూర్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): కొత్తూర్ మండలం చేగూర్‌రోడ్, తిమ్మాపూర్ గ్రామానికి చెంది స్థానిక డ్యూరాలైన్ కంపెనీలో కూలిగా పనిచేసే మొండి నాగయ్య (39) అనే వ్యక్తి ఈనెల 15న సాయంత్రం తిమ్మాపూర్ ఎక్స్ రోడ్ నుండి చెగూర్ రోడ్ వైపు నడుచుకుంటూ వస్తుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొని రెండు కాళ్ళకు, శరీర భాగాలకు తీవ్ర గాయాలు అయినట్లు కొత్తూర్ సి.ఐ. నరసయ్య తెలిపారు. ఈ ప్రమాదంలో గాయపడ్డ నాగయ్యను 108 అంబులెన్స్ ద్వారాహైద్రాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ అదేరోజు రాత్రి 9-30గంటల సమయంలో నాగయ్య మృతిచెందినట్లు సి.ఐ వివరించారు. ఈ మేరకు మృతుడి భార్య మొండి సూరమ్మ ఫిర్యాద మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సి.ఐ వివరించారు.

## బాలాపూర్ ఎక్స్ రోడ్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతదేహం

**"మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.."**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) బాలాపూర్ రోడ్ వద్ద ఒక గుర్తు తెలియని మహిళ మృతదేహం లభ్యమైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... తేది 15.10.2025 రాత్రి సుమారు 11.15 గంటల సమ యంలో మీర్‌పేట్ పోలీస్ స్టేషన్‌కు చెందిన పీసీ వీ.శ్రీనివాస్, డ్రైవర్ మహిపాల్ ( హెచ్ జి 1103) లు మీర్‌పేట్ సీఐ శంకర్ కుమార్ నాయక్ సూచనల మేరకు బాలాపూర్ %శ% రోడ్ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా రోడ్డుపక్కన ఒక మహిళ స్పృహ లేకుండా పడిఉన్నట్లు గమనించారు. వెంటనే వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా ఆ మహిళ అప్పటికే మృతిచెందినట్లు తేలింది. ప్రాథమిక విచారణలో ఆ మహిళ భిక్షాటన చేసేవారని, ఆ పరిసర ప్రాంతాల్లోనే తిరుగుతూ జీవనోపాధి పొందేదని పోలీసులు గుర్తించారన్నారు. మృతురాలు వయస్సు సుమారు 55 నుండి 60 సంవత్సరాల మధ్యగా ఉండగా, ఆమె చామనచాయ రంగులో, పసుపు గీతలతో గులాబీ రంగు చీర ధరించి, రెండు చేతులపై పచ్చబొట్లు ఉన్నట్లు తెలిపారు.మృతురాలి పూర్తి వివరాలు ఇంకా తెలియరాలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# డబుల్... అను 'గృహమే'దీ.!

*మొదటిపేజీ తరువాయి...* ఇళ్ల కోసం ఆశలు పెట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లాలో 2015-16, 2016-17 వార్షిక సంవత్సరంలో 6,777 డబుల్ బెడ్‌రూమ్స్ కేటాయించారు. స్థానిక శాసనసభ్యులు, జిల్లా మంత్రి కమిటీ ద్వారా జిల్లా కలెక్టర్ 6,637 డబుల్ బెడ్‌రూమ్స్ మంజూరు చేశారు. ఇందు కోసం 247.34 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరించారు. మంజూరైన 6,637 గృహాల్లో... 1,705 గృహాలు చేవెళ్ల, కల్వకుర్తి నియోజకవర్గాల్లో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖకు నిర్మాణం కోసం ఇవ్వడం జరిగింది. అలాగే ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, రాజేంద్రనగర్, షాద్‌నగర్ నియోజవర్గాల్లో 4,932 గృహాలు నిర్మించేందుకు ఆర్‌అండ్‌బి శాఖకు అప్పగించారు. డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణం కోసం రూ.128.13 కోట్లు మేనేజింగ్ డైరెక్టర్ (హెచ్) హైదరాబాద్ ద్వారా మంజూరయ్యాయి. ఇందులో భాగంగా రూ.123.63 కోట్లు రోడ్డు భవనాల శాఖ, పంచాయతీ రాజ్‌శాఖ నుంచి రూ.450 కోట్లు డబుల్‌బెడ్ నిర్మాణాలకు విడుదల చేశారు. జిల్లాలో 2,293 గృహాలు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం కరెంట్, డ్రైనేజీ పనులు చేపట్టాల్సి ఉంది. ఇప్పటికే పూర్తి



ఇళ్లలోకి వెళ్లకుండానే పగిలిన ఇంటి కిటికీ అద్దాలు

అయిన 2,293 ఇళ్లను సంబంధిత మండల తహసీల్దారులతో ఇంటింటి సర్వే చేసి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు. 1,988 అర్హులైన లబ్ధిదారులను లాటరీ పద్ధతి ద్వారా ఎంపికచేశారు. కొన్ని చోట్ల లబ్ధిదారులకు గృహ మంజూరు పత్రం ఇచ్చి ఇంట్లోకి పంపించగా.. మరి కొన్ని చోట్ల ఇంకా ఇంట్లోకి పంపించలేదు. గత ప్రభుత్వ హయంలో కేటీఆర్ చేతుల మీదుగా 10 మందికి గృహ మంజూరు పత్రాలు అందించగా వారంతా ప్రస్తుతం డబుల్ బెడ్‌రూమ్‌లోనే నివసిస్తున్నారు. చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గలోని మొయినాబాద్ మండలం అజీజ్‌నగర్ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ళ్లను ఇటీవలే స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. తగిన సౌకర్యాలు లేకపోవడంతో కొంత లబ్ధిదారులు సొంత డబ్బులతో పనులు చేయించుకుని అందులో నివసిస్తున్నారు. మిగతా వారంతా ఇంకా డబుల్ బెడ్‌రూమ్‌లోకి అడుగు పెట్టలేరు. జిల్లాలోని పలు చోట్ల నిర్మించిన డబుల్‌బెడ్‌మ్ ఇళ్లలో ఇదే పరిస్థితి నెలకొంది. నిర్మించిన డబుల్ గృహాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.

***నెరవేరని గత ప్రభుత్వ హామీ..!***

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత గత సీఎం కేసీఆర్ ఇల్లు లేని నిరుపేద ఉండకూడదని పేదలకు డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కట్టిస్తానని హామి ఇచ్చారు. అనుకున్నదే తడువుగా ప్రభుత్వం వెంటనే డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లను తామే నిర్మించి పూర్తి సౌకర్యాలతో కూడిన కాలనీలను ఏర్పాటు చేసి ప్రజలకు పంపిణీ చేయాలన్నదే నాటి సీఎం కేసీఆర్ కల. ఈ కలను సాకారం చేసేలా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణ కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ.. ఆశించిన స్థాయిలో ఆ పథకం గత ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెట్టలేక పోయింది. డబుల్ నిర్మాణాలకు నిధుల కొరత ప్రభుత్వానికి ప్రజల్లో అసంతృప్తిని పెంచింది. నిధుల కొరత కారణంగా నిర్మాణ దశలోనే ఉండిపోయిన కొన్ని అయితే.. నిర్మాణాలు పూర్తియి పంపిణీకి నోచుకోనివి మరికొన్ని ఉన్నాయి.

***నిర్మాణాలు పూర్తయినవి కొన్నే..***

జిల్లాకు 6,777 డబుల్‌బెడ్‌రూమ్స్ ఇళ్లు మంజూరయ్యాయి. ఇందులో మున్సిపాలిటీల్లో 2,800, గ్రామీణ ప్రాంతాల్లో 3,977 గృహాలు ఉన్నాయి. 6,175 గృహల నిర్మాణానికి టెండర్ పిలవడం జరిగింది. గృహ నిర్మాణ ఖర్చు పెరిగి పోవడంతో .. కాంట్రాక్టర్లు ముందుకు రాలేక పోయారు. పలుమార్లు టెండర్లు వేసినా ప్రయోజనం లేకుండా పోయింది. 2,836 గృహాలు మాత్రమే టెండర్ అమోదించారు. అందులో ఇప్పటి వరకు 2,637 గృహాలు పురోగతిలో ఉండగా 2,293 గృహాలు పూర్తి కావడానికి సిద్ధంగా ఉన్నాయి. ఇంకా నిర్మించాల్సిన గృహాలు 4,352 ఉన్నాయి.

***దరఖాస్తులు బోలెడు..***

జిల్లాలో రెండు పడక గదుల ఇళ్ల కోసం 97,616 దరఖాస్తులు వచ్చాయి. నియోజకవర్గాల వారీగా చూసినట్లయితే.. చేవెళ్ల నియోజకవర్గంలో 7,736, కల్వకుర్తిలో 3,047 ఇబ్రహీంపట్నంలో 13,171, మహేశ్వరంలో 11,823, రాజేంద్రగనర్‌లో 57,994, షాద్‌నగర్‌లో 3,845 ఉన్నాయి.



సోలిపూర్ శివారులో డంపింగ్‌యార్డ్ పక్కన నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

## కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు రెండే...



రాజ్‌భూపాల్‌గౌడ్,
బీజేపీ జిల్లా అధ్యక్షుడు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు రెండే..! బీఆర్ఎస్ అధికారంలోకి ఉన్నప్పుడు సీఎం కేసీఆర్ డబుల్ బెడ్‌రూమ్ నిర్మాణాలను చేపట్టారు. కానీ.. ఏ ఒక్క లబ్ధిదారులకు ఇవ్వలేదు. 2023 శాసన సభ ఎన్నికలకు ముందుగా హాడావిడిగా కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు ఇచ్చారు. అందులో స్థానికేతరులు, ముస్లీం సోదరులే అధికంగా ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక డబుల్‌బెడ్‌రూమ్‌లను పట్టించుకోలేదు. ఇందిరమ్మ ఇళ్లను తెరపైకి తీసుకు వచ్చింది. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకే ఇందిరమ్మ ఇళ్లను కేటాయించారు. గూడులేని అర్హులైన నిరు పేదలకు ఇళ్లు రాలేవు. ఇళ్ల నిర్మాణాలు, కేటాయింపుల్లో బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలు విఫలమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలో నెక్ట్ రానున్నది బీజేపీ ప్రభుత్వమే. రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారు.

## బడంగ్‌పేట్ కార్పొరేషన్ కమిషనర్ పర్యవేక్షణలో ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం పూర్తి దశలో...

**"ఇంద్రమ్మ ఇళ్ల పనులు వేగవంతం..."**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లు పథకం కింద నిర్మాణ పనులు వేగవంతమవుతున్నాయి. పేద కుటుంబాలకు గృహాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన ఈ పథకంలో బడంగ్‌పేట్ పరిధిలో పలు ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం చివరి దశకు చేరుకుందన్నారు. మున్సిపల్ కమిషనర్ స్వయంగా ఇందిరమ్మ ఇళ్ల పనులను పరిశీలిస్తూ, సంబంధిత అధికారులకు, కాంట్రాక్టర్లకు వేగంగా పనులు పూర్తి చేయాలని సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా నాదర్‌గుల్ విభాగంలోని 27వ వార్డులో ఇళ్ల నిర్మాణం పూర్తికి సమీపంలో ఉందని కమిషనర్ తెలిపారు. బడంగ్‌పేట్ నగరంలోని అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్లను కేటాయించే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించనున్నట్లు కమిషనర్ సరస్వతి పేర్కొన్నారు. పథకం అమలులో భాగంగా అన్ని సదుపాయాలు..రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి కనెక్షన్లు, విద్యుత్ సదుపాయాలు సమకూరుస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాల స్వప్నం నిజమవుతుందని, ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని బడంగ్‌పేట్ మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

# అనంత రీసార్ట్‌కి... అనుమతులేవి.?




అనంత రీసార్ట్‌కి దారి..



అనంత రీసార్ట్‌లో లగ్జరీ రూమ్‌లు



**మొదటి పేజీ తరువాయి :** స్విమ్మింగ్‌పూల్ వంటి సదుపాయాలు కల్పించి పర్యాటకులను ఆకర్షించేలా లగ్జరీగా నిర్మాణం చేశారు. ప్రస్తుతం వీకెడ్స్‌లో బుకింగ్స్ కూడా జరుగుతున్నాయి. ఇంత పెద్ద ఎత్తున నిర్మించిన ఈ రీసార్ట్ నిర్మాణానికి సరైన అనుమతులు లేకుండా కొనసాగించడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. పంచాయతీ రాజ్ యాక్టు 2018 ప్రకారం పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడితే ఖచ్చితంగా డిటిసిపి నుండి అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కాని ఇక్కడ రీసార్ట్‌కు డిటిసిపి అనుమతి లేకుండా కేవలం నాలా కన్వేర్షన్ చేసి అందులో రీసార్ట్ సంబంధం లేని అంటే గ్రామ పంచాయతీ నుండి అరకొర అనుమతులు తీసుకొని పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. ఇలా సరైన అనుమతులు తీసుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా రీసార్ట్ నిర్వహిస్తు గ్రామ ఆదాయినికి గండి కొడుతున్నట్లు తెలుస్తుంది. అయితే గ్రామానికి ఆదాయం వచ్చే అవకాశం ఉన్నప్పటికి రీసార్ట్ నిర్వహకులు, అధికారులు కుమ్మకై గ్రామానికి వచ్చే ఆదాయాన్ని పక్కదారి పట్టించారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఈ వ్యవహారం అంతా అధికారులకు తెలిసినప్పటికి వారు మౌనం వహించడంపై వారిపై ఉన్న అనుమానాలకు బలం చేకూరుతుంది.

**గ్రామ ఆదాయం పక్కదారి..!**

గొట్టిముక్ల గ్రామంలో రీసార్ట్ ఏర్పాటు అయితే గ్రామానికి ఆదాయం సమకూరుతుందని గ్రామస్తులు ఊహించారు. కాని వారి ఆశలు నిజం కాలేదు. సుమారు 5 ఎకరాల పైన కొనసాగుతున్న ఈ అనంత రీసార్ట్ నిర్వహకులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిటిసిపి నుండి అనుమతులు తీసుకుంటే గ్రామానికి దాదాపు 5 లక్షల పైనే ఆదాయం సమకూరేది.

కాని నిర్వహకులు మాత్రం భవన అనుమతులకు సంబందించి గ్రీన్ మెట్రో టౌన్ షిప్ పేరుపై 17-మార్చి -2025 నాడు, 08-ఎప్రిల్- 2025 నాడు రెండు అనుమతులు మాత్రమే ప్రభుత్వం నుండి జారి అయ్యాయి. ఈ భవన నిర్మాణ అనుమతులకు రెండు కలిపి గ్రామ పంచాయతీకి (ప్రభుత్వానికి) రూ. 45 వేలు మాత్రమే సమకూరడం ఆశ్చర్యకరం. రీసార్ట్ నిర్మాణ అనుమతులకు లక్షల్లో రావాల్సిన ఆదాయం వేలల్లో ఎలా వస్తుందని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. రీసార్ట్ అనుమతులు తీసుకోవాలంటే ఖచ్చితంగా డిటిసిపి నుండి తీసుకోవాల్సి ఉంటుంది కాని ఇక్కడ మాత్రం డిటిసిపికి వెళ్లకుండా అనుమతులు జారి చేయడం ఏంటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇందులో రీసార్ట్ నిర్మాణానికి- వారు పొందిన అనుమతులకు ఎలాంటి సంబందం లేదని ఇందులో ఖచ్చిత్తంగా అధికారుల పాత్ర ఉంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. నిధులు లేక గ్రామంలో ఎన్నో ఇబ్బందులు పడుతుంటే గ్రామానికి వచ్చే ఆదాయాన్ని కూడా పక్కదారి పట్టించడం ఏంటని పలువురు మండిపడుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించి ఈ అక్రమ రీసార్ట్‌పై విచారణ జరిపి నిబందనలకు విరుద్ధంగా కొనసాగే రీసార్ట్ నిర్వహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే గ్రామ ఆదాయాన్ని పక్కదారి పట్టించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని గొట్టిముక్ల గ్రామస్తులు కోరుతున్నారు.



అనంత రీసార్ట్‌లో పెద్ద ఎత్తున నిర్మించిన నిర్మాణాలు



రీసార్ట్‌లో నిర్మించిన స్విమ్మింగ్ పూల్

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలి



**మొదటి పేజీ తరువాయి :** పాల్గొన్న ఏఐసీసీ ఇంచార్జి సూరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడుతూ.... పార్టీ ని బలపర్చుడంలో ప్రతి కార్య కర్త ఎంతో కీలకం అని అన్నారు.పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకే పార్టీ నడుచుకుంటుంది అని పేర్కొన్నారు.ముమ్ముందు దేశ ప్రధానిగా రాహుల్ గాంధీ ని చూడాలనే లక్ష్యం తో పార్టీ శ్రేణులు ముందుకు సాగాలి అని ఠాగూర్ పేర్కొన్నారు.తాండూరు, పరిగి. ఎమ్మెల్యే లు మనోహర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి లు పార్టీ శ్రేణులకు అండగా ఉంటున్నారు అని ఆయన అన్నారు. పరిగి. తాండూరు. ఎమ్మెల్యే లు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి లు మాట్లాడుతూ ....పార్టీపెద్దల ఆదేశాలమేరకు డీసీసీ అధ్యక్ష పదవీ కోసం పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు.42శా తం బీసీ రిజర్వేషన్ ల కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నదని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కూడా ఎంతో శ్రామిస్తున్నారు అని అన్నారు.డీసీసీ అధ్యక్ష పదవీ కోసం తాండూరు నియోజకవర్గం నుండి దార సింగ్, ఉత్తమ్ చందు. శంకరప్పా. తదితరులు దరఖాస్తు లు చేసుకున్నారు.ఈ సమావేశాల్లో టీపీసీసీ నుండి బెల్లయ్య నాయక్, ఫైనాన్స్ కమిషన్ మెంబర్ రమేష్ మహారాజ్, ఆర్య వైశ్య కార్పొరేషన్ చెర్మన్ కాల్వ సుజాత, నేతలు దారసింగ్, ఉత్తమ్ చందు. రవి గౌడ్, మురళీ కృష్ణ గౌడ్. సురేందర్ రెడ్డి, డాక్టర్ సంపత్ కుమార్. బాల్ రెడ్డి, అజయ్ ప్రసాద్. రాకేష్, మాధవ రెడ్డి, వెంకట్ రామ్ రెడ్డి. నర్సిరెడ్డి, సర్దార్ ఖాన్. లొంకా నర్సిములు, మల్లేశం, సురేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## దొంగల మైసమ్మ వద్ద వాహనాల తనిఖీ

### వాహనదారులు అన్ని నియమాలు పాటించాలి :డిసిపి కోటిరెడ్డి



**శామీర్ పేట,మేజర్ న్యూస్(అక్టోబర్, 16)** వాహనాల తనిఖీలకు ప్రతి ఒక్క వాహనదారులు సహకరించాలని డిసిపి కోటిరెడ్డి అన్నారు. గురువారం తూము కుంట మున్సిపాలిటీ దొంగల మైసమ్మ చౌరస్తా వద్ద శామీర్ పేట సిఐ శ్రీనాథ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలను డిసిపి కోటిరెడ్డి పర్యవేక్షించారు. ఈ తనిఖీలో భాగంగా హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలను, వాహనాలకు పెండింగ్ చాలాన్లను పరిశీలించారు. హెల్మెట్ ధరించకుండా, పత్రాలు లేని వాహనదారులకు చాలాన్లు విధించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పక పాటించాలని డీసీపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై దశరథ, ఏఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

I, **NAGULAPALLY SREEDHAR REDDY** S/O KISTA REDDY, R/O Dharmaram Village of Yeldurthy Mandal, Medak District, Telangana, 502109. I have changed my spouse name from **MONIKA REDDY NAGULAPALLY** to **MALLAREDDYGARI MONIKA REDDY,** vide affidavit Dt: 15.10.2025
sworn before notary.
**K. Ramesh, Kodangal.**

In this my spouse sur name was changed from **Monika Reddy Nagulapally** to **Mallareddygari Monika Reddy**

**CHANGE OF NAME**

I, **MALLREDDY GARI MONIKA REDDY** W/O NAGULAPALLY SREEDHAR REDDY, AGE 36 Yrs R/O H-NO. 3-34/1, Dharmaram village of Yeldurthy Mandal, Medak District, Telangana, 502109. I have changed my name from **MALLREDDYGARI MONIKA REDDY** TO **MALLAREDDYGARI MONIKA REDDY,** vide affidavit Dt: 15.10.2025
sworn before notary.
**K. Ramesh, Kodangal.**

**IN This only A letter was added (Mallreddy to Malla.....)**

# సిపిఆర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకోవాలి



**మొదటి పేజీ తరువాయి :**

ఉండాలని,ప్రజల జీవితంలో అకస్మాత్తుగా కొందరికి గుండెపోటు వచ్చి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, అలాంటి వారికి సీపీఆర్‌తో ప్రథమ చికిత్స అందజేస్తే ప్రాణా పాయ స్థితి నుండి బయట పడుతారన్నారు. ఓ వ్యక్తికి ఆకస్మిక కార్డియాక్ అరెస్ట్ అయినప్పుడు, వైద్య సహాయం అందేలోపు ఛాతీని 120 సార్లు నొక్కి, 2 శ్వాసలు ఇవ్వడం (120:2 రేషియో) ద్వారా గుండెను సాధారణ స్థితికి తీసుకు రావచ్చని తెలిపారు. కార్డియాక్ హెల్త్ కేర్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు జిల్లాలో ఈనెల 13 నుంచి 17 వరకు వారం రోజులపాటు సిపిఆర్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ విధానంపై గ్రామాలలో మరియు పట్టణాలలో అందరిలోనూ సి పి ఆర్ పై అవగాహన పెంచేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ స్వయంగా చేతులతో సీపీఆర్ విధానాన్ని చేసి చూపించారు. దీని ప్రాధాన్యతను అధికారులకు వివరించారు.అనంతరం మాస్టర్ ట్రైనర్స్ డాక్టర్ నిఖిల్ ,డాక్టర్ నిరోషా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి ప్రయోగపూర్వకంగా సిపిఆర్ ఎలా చేయాలో క్షుణ్ణంగా వివరించారు.ఈ అవగాహన కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్, వైద్యాధికారులు సిపిఆర్ ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ మంగీ లాల్, జిల్లా వైద్య అధికారి డాక్టర్ పవిత్ర , డిప్యూటీ డిఎంహెచ్‌ఓ రవీందర్ యాదవ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 17 అక్టోబర్ 2025

# బాలాజీనగర్ తాండ రాందడియా ఆలయంలో ఘనంగా భోగ్‌బండార్

▶▶ ముఖ్య అతిథులుగా హాజరైన ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్‌నాయక్‌లు

▶▶ స్థానిక నాయకులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించిన ముఖ్య అతిథులు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): కడ్తాల్ మండలం బాలాజీనగర్‌తాండ రాందడియా ఆలయ ప్రాంగణంలో గురువారం హాథీరాం మహరాజ్ మఠం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భోగ్ బండార్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్‌నాయక్‌లు ముఖ్య అతిథులుగా హాజరుకాగా వివిధ ప్రాంతాల భక్తులు, నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు స్థానికులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, జర్పుల దశరథ్‌నాయక్‌లు మాట్లాడుతూ గిరిజన బంజారాల ఆరాధ్యులు హాథీరాం బాబా మఠానికి సంబంధించిన వివిధ వార్తల నేపథ్యంలో మఠం పరిరక్షణకై గిరిజన సోదరులు ఈనెల 18న తిరుపతిలో తలపెట్టిన భోగ్ బండార్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు బీచ్యానాయక్, నరేందర్‌నాయక్, శివాజీ, రచ్చ వరలక్ష్మిశ్రీరాములు,స్థానిక నాయకులు రాజునాయక్, హరి నాయక్, రెడ్యానాయక్, జైపాల్‌నాయక్, రమేష్, రామునాయక్, పాండు,



గణేష్, బద్య, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రఘు, మల్లేష్‌నాయక్ వివిధ ప్రాంతాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి : శంషాబాద్ డీసీపి రాజేష్





కొందుర్గు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 16): ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని శంషాబాద్ డిసీపి బి రాజేష్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో ఏర్పాటు చేసిన 63 సీసీ కెమెరాలను డీసీపి రాజేష్ ప్రారంభించారు. పోలీస్ స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సైబరాబాద్ సీపి అవినాష్ మహంతి ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించడం జరుగుతుందని, అందులో భాగంగా మండల పరిధిలోని యూనిబిక్ పరిశ్రమ మేనేజర్ చారి, ధనలక్ష్మి పరిశ్రమ మేనేజర్ మోహన్, బింజూసారి పరిశ్రమ మేనేజర్ రాంచంద్రారెడ్డి, దిలీప్ టెక్స్‌టైల్స్ పరిశ్రమ మేనేజర్ రమేష్ నాగర్ తదితరుల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. మండల కేంద్రంలోని చౌరస్తాలో 4 సీసీ కెమెరాలు, అంబెద్కర్ విగ్రహం దగ్గర ఒక నైట్ విజన్ కెమెరా, భారత్ పెట్రోల్ బంక్ చౌరస్తాలో 4 సీసీ కెమెరాలు, బస్టాండ్ ఆవరణలో 2 సీసీ కెమెరాలు, రాంచంద్రాపూర్ చౌరస్తాలో 4 సీసీ కెమెరాలు, శ్రీరంగాపూర్ చౌరస్తాలో 4 సీసీ కెమెరాలు, మండల పరిధిలోని 22 గ్రామ పంచాయితీలలో ప్రతి గ్రామానికి రెండు సీసీ కెమెరాల చొప్పున మొత్తం 44 సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతో కొందుర్గు మండలం సీసీ కెమెరాల నిఘా నీడలోకి వచ్చినట్లు అయ్యింది. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో డీసీపి, ఏసీపీలు మొక్కలు నాటారు. డీసీపి వెంట షాద్‌నగర్ ఏసీపి లక్ష్మీనారాయణ, షాద్‌నగర్ రూరల్ సీఐ బి శ్రీనివాస్, స్థానిక ఎస్సైలు రవీందర్ నాయక్, బాలస్వామిలు ఉన్నారు.

# సేవాలాల్ ఆలయానికి స్థలం కేటాయించండి

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరిన రంగనాయకుల కాలనీ గిరిజనులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహరాజ్ ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించి, ఆలయ నిర్మాణానికి కృషి చేయాలని రంగనాయకుల కాలనీ గిరిజనులు, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కోరారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్, మామిడిపల్లి రంగనాయకుల కాలనీకి చెందిన గిరిజనులు గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ ఆలయానికి స్థలం కేటాయించే విధంగా కృషి చేస్తానని అన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి, ఆలయ నిర్మాణానికి కూడా పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్, ఇస్లావత్ శ్రీను నాయక్, నైనావత్ రవి నాయక్, జతవత్ ప్రసాద్, జతవత్ సోమ్లి, జతవత్ రుక్కి, శివ, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 16): ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సూచించారు. గురువారం కందుకూరు మండలం కొత్తగూడ గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన సెవెన్ స్టార్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని ఎమ్మెల్యే రిబన్‌కట్‌చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు మన్నే జయేందర్, నాయకులు లక్ష్మీనర్సింహారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి,సామ మహేందర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, పొట్టి ఆనంద్,శేఖర్ గుప్త, వెంకటేష్ గౌడ్, మేఘనాథ్‌రెడ్డి, కార్తిక్, దీక్షిత్‌రెడ్డి, రామకృష్ణ, నరేష్ ,శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ఫిల్టర్లపై పోలీసుల దాడి

▶▶ రెవెన్యూ అధికారులతో కలిసి యూడు ఫిల్టర్లు ధ్వంసం

▶▶ అక్రమంగా ఇసుక ఫిల్టర్లు నడిపిస్తే చర్యలు ఎస్సై శ్రీకాంత్





తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16) : మండలంలో ఎక్కడైన అక్రమంగా మట్టి తవ్వి ఇసుక ఫిల్టర్లు నిర్వహిస్తే వారి చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తలకొండపల్లి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మండల పరిదిలోని చుక్కాపూర్ గ్రామ శివారులో కొందరు వ్యక్తులు అక్రమంగా ఇసుక తయారు చేసి ఇతర ప్రదేశలకు తరలించి అక్రమ ధనార్జనకు పాలుపడుతున్నారు. గురువారం రెవెన్యూ అధికారులు, పోలీసుల సంయుత్త ఆద్వర్యంలో అక్రమ ఇసుక ఫిల్టర్ల పై దాడుతు నిర్వహించి మూడు ఫిల్టర్లను ద్వంసం చేసి నట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. అక్రమంగా ఫిల్టర్ల ద్వార కృత్రిమ ఇసుకను తయారు చేసి విక్ర ఇంచేవారిపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్సై శ్రీకాంత్, ఆర్ఐ శ్రావణ్, పోలీస్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# 18న జరిగే రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి...

- 18న జరిగే బీసీ బందుకు జేఏసీ సంపూర్ణ మద్దతు
- బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం ఆపేది లేదు
- తెలంగాణ జేఏసీ మాజీ జిల్లా అధ్యక్షుడు కే. శ్రీనివాస్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** తెలంగాణ బిసి జేఏసీ పిలుపు మేరకు ఈ నెల 18 (శని వారం)న జరగనున్న తెలంగాణ బంద్ కు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు తెలంగాణ జేఏసీ జిల్లా మాజీ అధ్యక్షులు,వికారాబాద్ డిస్ట్రిక్ట్ డెవలప్ మెంట్ ఫోరం అధ్యక్షులు,బిసి మేధావుల ఫోరం నాయకులు కే.శ్రీనివాస్ తెలిపారు. రాజకీయ పార్టీలు అన్ని చిత్తశుద్ధితో ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరారు. జనాభా ప్రాతిపదికన ప్రజలకు ఫలాలు అందాలని, బడుగు బలహీన వర్గాలలో బిసి లకు తీవ్ర అన్యాయం జరుగుతూ వస్తోంది అని, అమాయక బిసి ప్రజలను కులాల పేరిట విడగొట్టి రాజకీయ పార్టీలు అన్నీ 75 సంవత్సరాలుగా బిసి లకు అన్యాయం చేశాయ ని అన్నారు. బిసి లలో చైతన్యం రావడంతో న్యాయస్థానాలను ఆశ్రయించి రిజర్వేషన్లు 50 శాతం మించ కూడదనే సుప్రీం కోర్టు తీర్పును చూపిస్తూ రాష్ట్రంలో 42 శాతం బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం నిబంధన లేదని తెలిపారు. రిజర్వేషన్ల కు 50 శాతం పరిమితి ఉన్నప్పుడు రాష్ట్రంలో 10 శాతం ఈ.డబ్ల్యు.ఎస్. రిజర్వేషన్లను ఎలా అమలు చేస్తార ని, ప్రక్క రాష్ట్రం తమిళనాడులో ఈ రిజర్వేష న్లు అమలు చేయడం లేదని తెలిపారు. 18 వ తేదీ న బిసిలు అందరూ పార్టీలకు అతీతంగా ముందుకు వచ్చి రాష్ట్రంలో పాలనను స్తంభింప జేసీ రాష్ట్ర బంధును విజయవంతం చేయాలని ఆయన జిల్లా బిసి నాయకులను కోరారు. ప్రస్తుతం 42 శాతం రిజర్వేషన్లు సాధించుకొని,ఇదే స్ఫూర్తితో చట్ట సభలలో కూడా మేమెంతో – మాకంతా అనే నినా దంతో బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకు పోవలసిన అవసరం ఉందన్నా రు. రిజర్వేషన్ల సాధన వరకు ఎవరూ భేషజాలకు పోకుండా కులాలు, పార్టీలు,వర్గాలు అనకుండా అందరూ కలిసికట్టుగా పోరాడి తెలంగాణ ఉద్యమంలో మిలియన్ మార్చ్ తరహాలో తెలంగాణ బందును విజయవంతం చేయాలని బిసి నాయకుల ను, ప్రజలను ఆయన కోరారు. 18 వ తేదీన తెలం గాణ బంద్ తరువాత కూడా కార్యాచరణను తీసుకొ ని చట్ట సభల లో రిజర్వేషన్లు సాదించు కొనే వరకు తెలంగాణ ఉద్యమం తరహాలో బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకొనిపోవాలని ఆయన అభిప్రాయ పడ్డారు. అదే విధంగా రిజర్వేషన్లు స్థానిక సంస్థల ఎన్నికలలో మాత్రమే కాకుండా అన్నింటా అంటే విద్యా,ఉద్యోగాలు, కాంట్రాక్టులు, పదవుల పంపకంలో కూడా ఉండాలని డిమాండ్ చేశారు. బిసి రిజర్వేషన్లు కూడా ఎస్సీ రిజర్వేషన్ల మాదిరిగా ఎ,బి,సి,డి,ల వర్గీకరణ ప్రకారం అమలు చేస్తేనే భవిష్యత్తులో బిసిలలో కూడా విభేదాలు రావని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ ఉద్యమంలో రాజకీయ పార్టీల వలలో పడవద్దని,నాయకులు



ఎవరూ పదవులకు ఆశపడి బిసి ఉద్యమాన్ని విచ్చిన్నం కాకుండా చూడాలని ఆయన కోరారు. ముఖ్యంగా బిసిల హక్కుల సాధనకు అలుపెరుగని పోరాటం చేస్తూ వస్తున్న రాష్ట్ర బిసి నేతలు ఆర్.కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్ లు కలిసి పని చేయాలని, బిసిల అంతిమ లక్ష్యం సాధించే వరకు వీరు కార్యాచరణ ను తీసుకొని ముందుకు సాగాలని, దానికి తమ తరపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యమంలో బిసి నాయకు లైన వివిధ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, మేధావులు,వ్యాపారస్తులు, విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, రైతులు, మహిళా సంఘాల నాయకులు,ప్రజా సంఘాల నాయకులు అందరూ కలిసి రావాలని, బిసి ఉద్యమంలో, తెలంగాణ బంద్‌లో క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు.

## అస్పత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం అందించి,

# వైద్యులు అందుబాటులో ఉండాలి...

- తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి
- జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- రోగుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పావు
- ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వెల్లడి

తాండూరు, మేజర్ న్యూస్(అక్టోబర్ 16): తాండూరు పట్టణంలో ఉన్న జిల్లా స్థాయి ప్రభుత్వ ఆసుపత్రిని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆకస్మికంగా గురువారం నాడు తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఉద్యోగుల హాజరు పట్టికను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.వివిధ వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడి వైద్య సేవలు ఎలా అందుతున్నాయి అని వారి ద్వారా తెలుసుకున్నా రు. డాక్టర్స్, సిబ్బంది, తమ పట్ల సరిగా చూస్తున్నారా అని రోగుల నుండి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ఏదైనా సమస్యలు ఉన్నాయా అని డాక్టర్స్‌ను కూడా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.....

ఇక్కడకు వచ్చే పేద రోగులను దృష్టిలో పెట్టుకొని వారికి మెరుగైన వైద్యం అందించాలి అని అన్నారు. ఇక్కడ ఉన్న సమస్య లను, ఇబ్బందులను పరిస్కారం చేస్తా అని అన్నారు.వైద్యులు, సిబ్బంది. సమయపాలన పాటించాలి అని, ఎవరైనా అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పావు అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. రోగులకు ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలి అని ఆస్పత్రి సూపరిండెంట్ విజయ్ కుమార్ ను ఆదేశించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు నర్సిములు, ప్రభాకర్ గౌడ్, హబీబ్ లాల, తదితరులు ఉన్నారు.







## 42 ఏళ్ళ తర్వాత కలుసుకున్న మేరీ నాట్స్ స్కూల్ 7వ తరగతి విద్యార్థులు

▸▸ ఆత్మీయంగా పలకరించుకున్న పూర్వ విద్యార్థులు




**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** 1983వ సంవత్సరంలో వికారాబాద్ పట్టణం లోని మేరీ నాట్స్ స్కూల్‌లో 7వ తరగతి చదువుకున్న విద్యార్థులు 42 వసంతాల తర్వాత బుధవారం పాఠశాల సమావేశ మందిరంలో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు.42 ఏళ్ల తర్వాత కలుసుకోవడంతో పూర్వ విద్యార్థులు అందరూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు.అదే విధంగా వివిధ రంగాలలో స్థిరపడిన 40 మంది పూర్వ విద్యార్థులు చిన్న నాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు కష్టసుఖాలను పంచుకుంటూ రోజంతా ఎంతో ఉత్సాహంగా గడిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, ఫరీదా బేగం, కళావతి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## తాండూరులో రేపు జరిగే బంద్‌కు పలువురిని మద్దతు కోరిన బీసీ నేతలు

- బీసీ సంఘం నేత రాజ్ కుమార్ ఆధ్వర్యంలో మద్దతుకోరిన బీసీ శ్రేణులు




**తాండూరు ,మేజర్ న్యూస్(అక్టోబర్ 16):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్‌తో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో అక్టోబర్ 18వ తేదీ శనివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించబోయే బీసీ బంద్ కార్యక్రమానికి మద్దతు ఇవ్వాలని తాండూర్ పట్టణంలోని పలు సంఘాలు, సంస్థలు, నాయకులని మద్దతు కోరారు.బీసీ జేఏసీ నాయకులు కందుకూరి రాజ్ కుమార్ మరియు ఈడిగ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో, తాండూర్ పట్టణంలోని టిఎస్ఆర్టిసి. ఎండి సురేష్, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్, ప్రైవేట్ జూనియర్ కాలేజీ యాజమాన్యం, క్లాత్ మర్చంట్, రెడీమేడ్ మర్చంట్, అసోసియేషన్, గ్రేయిన్ & సీడ్స్ అసోసియేషన్, థియేటర్ యాజమాన్యం ప్రతినిధులను కలసి బంద్‌కు మద్దతు తెలపాలని కోరారు.ఈ సందర్భంగా వారు బంద్‌కు పూర్తి మద్దతు తెలియజేస్తూ, సామాజిక న్యాయం కోసం బీసీల పోరాటంలో భాగస్వాము అవుతాము అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టిజిఎస్ మాజీ కౌన్సిలర్ సాంబూరి సోంశంకర్, బీసీ సంఘం సీనియర్ నాయకులు సయ్యద్ సుకూర్, విద్యావంతుల వేదిక నాయకులు పర్యాద రామకృష్ణ, బీసీ సంఘం నాయకులు లక్ష్మణ చారి, శివకుమార్, పరమేష్, విజయలక్ష్మి, నర్సమ్మ, మంజుల, వివేక్, కిరణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలి..

### ఎంపీడీవో రామకృష్ణ నాయక్

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16)** విద్యార్థులకు చదువుతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించి విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి భోజనం పట్ల సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్ తదితరులు ఉన్నారు.



# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

▶▶ పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారంతో సంపూర్ణ ఆరోగ్యం ▶▶ గర్భిణీలకు, తల్లులకు పోషకాహార విలువలపై అవగాహనా కార్యక్రమం

▶▶ అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లతో కలిసి గర్భిణీలకు శ్రీమంతం, చిన్నారులకు అన్నప్రసన చేసిన సిడిపిఓ శాంతి రేఖ







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): ప్రతి ఒక్కరు పోషకాలతో కూడిన ఆహారం తీసుకోవాలని అప్పుడే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ శాంతి రేఖ అన్నారు. మండలంలోని మేడిగడ్డ, ఆకుతోటపల్లి గ్రామాలలోని అంగన్వాడీ కేంద్రాలలో గురువారం అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు, మేడిగడ్డ తండాలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి సిడిపిఓ శాంతి రేఖ ముఖ్య అతిథిగా హాజరు కాగా తండాకు చెందిన గర్భిణీలు , బాలింతలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు, ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ పోషకాహార ప్రాముఖ్యతను గర్భిణీలు, బాలింతలు గుర్తించాలని పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడంతో తమ ఆరోగ్యంతో పాటు తమ పిల్లల ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె పేర్కొన్నారు. గర్భిణీలు, తల్లులంతా పోషకాహార విలువలు కలిగిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, పాలు, గుడ్లు తీసుకోవాలని ఆమె సూచించారు. పోషకాహారంతో తమ చిన్నారుల లో రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా నిలువరించవచ్చని చెప్పారు. తల్లులు, గర్భిణీలు సమతుల్య ఆహారం తీసుకొని తమ బిడ్డల ఆరోగ్య ఎదుగుదలకు కృషి చేయాలని ఆమెకోరారు . ప్రతి సీజన్లో లభించే అన్ని రకాల పండ్లను తీసుకోవడంతోపాటు,చిరుధాన్యాల ప్రాముఖ్యతను వివరించినట్లు తెలిపారు,అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే బాలామృతం లో ఉన్న పోషక విలువల తో పాటు,పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టమని సూచించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతల కార్యక్రమం తో పాటు చిన్నారులకు అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించారు, అనంతరం శిశువు మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, చిన్నారుల తల్లులు డాక్టర్లు, అంగన్వాడి టీచర్లు,ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# నీరు వృధా అవుతుంటే అధికారులకు కనపడదా...





మణికొండ, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): నీరు వృధా అవుతుంటే అధికారులకు కనపడదా అని సీతారాం దూళిపాళ అన్నారు. ప్రజల మద్దతుతో గుడ్ మణికొండ కార్యక్రమంలో 100 రోజులు పూర్తి అయిన తరువాత తదనంతరం గురువారం మణికొండ మున్సిపల్‌లోని సమస్యలపై పైప్‌లైన్ పరిసర ప్రాంతంలో నాయకులతో కలిసి ప్రజా సమస్యలపై పాదయాత్ర చేయడం జరిగింది. ఈ సందర్భంగా గత పాలకులు గండిపేట నుండి మిరాలం ట్యాంక్ వరకు గురుత్వాకర్షన్ శక్తితో మంచినీటి కోరకు కాలువను (క్యాండూట్)ని కట్టడం జరిగిందని దానికి లీకేజీలు కావడంతో ప్రస్తుతం ఉన్న పాలకులు కనీసం దానికి మరమ్మత్తులు చేయకుండా నీటిని వృధా చేస్తున్నారని, జలమండలి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేదని కనీసం ఉన్నాతాధికారులైనా పట్టించుకొని సమస్యను పరిష్కారం చూపాలని కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు అందే, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలల, ఆరిఫ్‌మహమ్మద్, సుమనళిని, బాబురావు, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలను ఆకస్మికంగా తనిఖీచేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(అక్టోబరు 16): మహేశ్వరం మండలంలోని సిరిగిరిపురం గ్రామం మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను గురువారం మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా పరిస్థితులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌లను పరిశీలించి, బోధనా విధానాన్ని సమీక్షించారు. ఈ సందర్భంగా సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ..ఆనాడు కేసీఆర్ పాలనలో చేసిన అభివృద్ధి వలననే పాఠశాలలు నేడు మంచి స్థాయిలో నిలిచాయని, ప్రస్తుత ప్రభుత్వం పాఠశాలలను, గురుకులాలను పూర్తిగా విస్మరించిందని తెలిపారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నట్లు కనిపిస్తోంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, అదిల్ ,ప్రభాకర్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో లబ్దిదారులు

# నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- ఎంపీడీవో కుసుమ మాధురి**



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16 ): ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో లబ్ధిదారులు నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మాణాలు చేపట్టాలని ఎంపీడీవో కుసుమ మాధురి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులను వేగవంతం చేయాలని ఆమె కోరారు. గురువారం మండలంలోని రాంనుంతల పెద్దతాండ, గేట్ తండాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను గ్రామంలోని లబ్ధిదారులు , ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులతో మాట్లాడుతూ ఖాతాలో డబ్బులు జమ తోపాటు , బిల్లులవిషయాలపై చర్చించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్ , రాంనుంతలా ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆనంద్, దర్జీ, ఇందిరమ్మ ఇండ్ల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# రేపటి బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

▶▶ మండల బీసీ సంఘం అధ్యక్షులు బండ అంజనేయులు ▶▶ బంద్‌కు సంపూర్ణ మద్దతు పలికిన అఖిలపక్ష నాయకులు



కందుకూరు, మేజర్‌న్యూస్( అక్టోబర్ 16): బీసీలకు 42 శాతం సాధించాలనే తలపెట్టిన బీసీ బంద్‌ను విజయవంతం చేయాలని మండల బీసీ సంఘం అధ్యక్షులు బండ అంజనేయులు పిలుపునిచ్చారు. గురువారం కందుకూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష నాయకుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎగ్గిడి సత్తయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రేపు జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆధ్వర్యంలో అన్ని సంఘాలు మద్దతు పలికాయన్నారు. బీసీ బంద్ అన్ని గ్రామాల నుండి బీసీ బిడ్డలు మద్దతు తెలుపుతున్నారని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మన్నే జయేందర్,బీజేపీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి, సీపీఎం పార్టీ మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా నాయకులు అమరేందర్‌లు సంపూర్ణ మద్దతు పలికారు. కార్యక్రమంలో బీసీ సంఘం మండల ఉపాధ్యక్షులు ఇంద్రకంటి రవీందర్ గౌడ్, వడ్డెర సంఘం అధ్యక్షులు దేరంగుల శ్రీరాములు, సంఘం నాయకులు గౌర ప్రభాకర్, రజకసంఘం అధ్యక్షులు అక్కెనిపల్లి శ్రీనివాస్, గౌడ సంఘం మండల నాయకులు రమేష్ గౌడ్, సరికొండ మల్లేష్, ముత్యాలు, కాంగ్రెస్ నాయకులు మోటి రమేష్,అయిల సురేష్ గౌడ్, మాజీ సర్పంచ్ జంగయ్య పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): కేశంపేట మండల కేంద్రంలో బుధవారం అనారోగ్యంతో మృతి చెందిన వడ్ల చిన్న యాదయ్యాచారి కుటుంబానికి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు గుండ్రాతి రమణగౌడ్ రూ. 5 వేలు అర్థిక సహాయం అందజేసి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మారం వెంకటయ్య, మంగలి శంకర్, గుండ్రాతి పాండు గౌడ్, రొయ్యల అంజయ్య, ఎడ్మ హరికిషన్‌రెడ్డి, తిమ్మగళ్ల అంజనేయులు, తిమ్మగళ్ల యాదయ్య, లింగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జీవోలను తుంగలో తొక్కిన అధికారులు..!

**● శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ మార్పుపై కాంగ్రెస్ నేత జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆగ్రహం**



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 16):** జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను పక్కన పెట్టి శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అనుమతి లేకుండా నూతన భవనంలో ప్రారంభించారని, సంబందిత అధికారులపై మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఏ%-%బ్లాక్ అధ్యక్షుడు జీడిపల్లి వేణుగోపాల్ రెడ్డి మండిపడ్డారు. గురువారం శామీర్‌పేట ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...
"స్టాంప్స్, రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు, జాయింట్ ఐజీ మధుసూదన్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అశోక్‌లు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవోలను పట్టించుకోకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. అనుమతులు లేని భవనంలో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించడం చట్టవిరుద్ధం" అని విమర్శించారు."ప్రజలకు అసౌకర్యంగా ఉన్న కొత్త భవనానికి కార్యాలయాన్ని తరలించడం ప్రజాహితానికి విరుద్ధం. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు కార్యాలయాన్ని వెంటనే మండల పరిషత్ కార్యాలయానికి మార్చాలని" ఆయన డిమాండ్ చేశారు. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఈ ముగ్గురు అధికారులపై లోకాయుక్త, విజిలెన్స్ మరియు ఆర్టీఐ ద్వారా ఫిర్యాదులు చేస్తానని తెలిపారు. "ఐఏఎస్ అధికారులు అయి ఉండి చదువు రాని వారిలా ప్రవర్తించడం దారుణం" అని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుంకి రమేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# "విరాళాలతో నిర్మించిన భవనం సేవ చేసిన వారిని మరచారా..?"



**● సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్మాణానికి కృషి చేసిన తమకు ఆహ్వానం ఇవ్వలేదని మాజీ ఎంపీటీసీ విలాసాగరం సుదర్శన్ ఆవేదన**

**శామీర్ పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** శామీర్ పేట్‌లో ఇటీవల ప్రారంభమైన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ భవనం ప్రజల విరాళాలతో నిర్మించబడిందని, అయితే భవన ప్రారంభోత్సవానికి తమకు ఆహ్వానం ఇవ్వలేదని మాజీ ఎంపీటీసీ విలాసాగరం సుదర్శన్ తెలిపారు. గురువారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ..%"మునుపు కార్యాలయం అద్దె భవనంలో ఉండేది. సొంత భవనం అవసరమని భావించి గ్రామస్థులు విరాళాలు సేకరించి భవనాన్ని నిర్మించుకున్నాం" అని చెప్పారు. . 2020%-%21 సంవత్సరంలో అప్పటి సర్పంచ్ విలాసాగరం బాలమణి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఎంపీటీసీ, ఎంపీపీ, జెడ్పీటీసీతో కలిసి అప్పటి మంత్రి, ప్రస్తుత మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సమక్షంలో గ్రామంలో కబ్జాకు గురైన సర్వే నం. 1210లోని ప్రభుత్వ భూమిని తిరిగి సంపాదించి, రెవెన్యూ అధికారుల సహకారంతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని నిర్మించామన్నారు. తనతో పాటు అప్పటి సర్పంచ్ బాలమణి, స్థానికుడు వంగ నర్సింహారెడ్డి, డాక్యుమెంట్ రైటర్స్ సహకారంతో విరాళాలు సేకరించడం జరిగిందని వివరించారు."భవనం నిర్మాణానికి కృషి చేసిన మనకు ఆహ్వానం రాకపోవడం బాధాకరం" అని సుదర్శన్ తెలిపారు. భవనం వద్ద విరాళదాతల పేర్లు ప్రదర్శించే బోర్డు ఏర్పాటు చేయాలని జిల్లా రిజిస్ట్రార్‌కి విజ్ఞప్తి చేశామని, ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు.భవన నిర్మాణానికి సహకరించిన వారందరికీ గ్రామం తరపున రుణపడి ఉంటానని ఆయన అన్నారు.

# చెరువు కట్టకు ఆనుకొని అక్రమ నిర్మాణాలు

**● నాగారం అన్నరాయి చెరువు వద్ద రూములు, షెడ్లు**

**● అధికారుల నిర్లక్ష్యం పై గ్రామస్థుల ఆగ్రహం**

**కీసర, మేజర్ న్యూస్, (అక్టోబర్ 16):** నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నరాయి చెరువు ఒకప్పుడు గ్రామానికి జీవనాడిగా ఉండేది. వర్షాకాలంలో నిండిపోయి పంట పొలాలకు నీరు అందించేది. కానీ ఇప్పుడు ఆ చెరువు చుట్టూ కట్టభూమిపై బలమైన గోడలు, రూములు, భారీ షెడ్లు నిర్మాణాల సందడి కనిపిస్తోంది. చెరువును రక్షించాల్సిన అధికారులే కళ్లెరచినట్లు వ్యవహరిస్తుండటంపై గ్రామస్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఈ నిర్మాణాల వెనుక బైరెడ్డి మల్లారెడ్డి అనే వ్యక్తి ఉన్నారని గ్రామస్థులు చెబుతున్నారు. చెరువు కట్టభూమిని ఆక్రమించి నిర్మాణాలు ప్రారంభించడంతో గతంలో స్థానికులు తహసీల్దార్ కార్యాలయానికి ఫిర్యాదు చేశారు. ఆ సమయంలో కీసర తహసీల్దారు వచ్చి కొన్ని అక్రమ కట్టడాలను కూల్చివేశారు. కానీ కొద్ది నెలలకే రాజకీయ అండదండలతో అదే ప్రదేశంలో మళ్లీ పనులు వేగంగా సాగుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు.
"చెరువును కాపాడాల్సిన అధికారులు కబ్జాదారుల వైపు చూస్తున్నారు. మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అందరికీ మామూల్లు ముట్టినట్లుంది," అని గ్రామస్థుడు అన్నంరాజు హరిబాబు ఆవేదన వ్యక్తం చేశారు.
గ్రామస్థులు ఇప్పటికే మండల తహసీల్దార్‌కి ఫిర్యాదు చేయడమే కాకుండా, ఇటీవల ప్రారంభించిన హైడ్రా (HYDRA) grievance portal ద్వారా కూడా పిర్యాదు చేశారు. అయినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి చర్యలు చేపట్టలేదని వారు తెలిపారు. "ఇలా చూస్తే రేపు చెరువు పూర్తిగా మాయం కావొచ్చు. కాబట్టి అధికారులు వెంటనే ఈ దురాక్రమణలను తొలగించి చట్టపరమైన చర్యలు చేపట్టాలి," అని వారు విజ్ఞప్తి చేశారు.



చెరువు కట్టపై నిర్మాణాలు చేయడం చట్టపరంగా నిషేధమని న్యాయ నిపుణులు చెబుతున్నారు. టెలంగాణ ల్యాండ్ గ్రాబింగ్ నిరోధక చట్టం, 1982 ప్రకారం చెరువు, వాగు, రోడ్డు వంటి ప్రజా భూములపై కబ్జా చేయడం తీవ్రమైన నేరం. శిక్షగా భూమి స్వాధీనం చేసుకోవడమే కాకుండా జైలుశిక్ష కూడా విధించవచ్చు. అలాగే నీటి పారుదల శాఖ (Irrigation Department) నిబంధనల ప్రకారం చెరువు కట్ట లేదా చెరువు పరిధిలో 100 మీటర్ల దూరంలో శాశ్వత నిర్మాణాలు చేయరాదు. మున్సిపల్ బిల్డింగ్ రూల్స్ ప్రకారం చెరువు FTL (Full Tank Level) నుండి కనీసం 30 మీటర్ల సెట్‌బ్యాక్ తప్పనిసరి. తెలంగాణ హైకోర్టు 2018లో ఇచ్చిన తీర్పులో "చెరువు FTLలో ఎటువంటి నిర్మాణాలు అనుమతించరాదు. చెరువులు ప్రజల ఆస్తి, వాటిని రక్షించడం ప్రభుత్వ బాధ్యత" అని స్పష్టం చేసింది.
అయినా ఈ నిబంధనలు పక్కనబెట్టి రాజకీయ అండదండలతో అక్రమ నిర్మాణాలు సాగుతుండటంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. "ప్రజల పన్నుల డబ్బుతో చెరువులు అభివృద్ధి చేశారు. ఇప్పుడు కళ్లముందే కబ్జా జరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు?" అని గ్రామ యువకులు ప్రశ్నిస్తున్నారు.
ఇక గ్రామస్థులు జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి చెరువు వద్ద జరుగుతున్న ఈ దురాక్రమణలను తక్షణమే తొలగించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేల చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నరేశ్‌రాజ్‌కు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు



**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 16):** కొడంగల్ పట్టణంలోని నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ డివి.నరేశ్‌రాజ్ డాక్టర్ అబ్దుల్ కలాం స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతిని పురస్కరించుకొని బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో డీఆర్‌డీవో చైర్మన్ సతీశ్‌కుమార్, లీడ్ ఇండియా ఫౌండేషన్ చైర్మన్ సుదర్శన ఆచార్య, ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌ఎన్‌రెడ్డి చేతుల మీదుగా నరేశ్‌రాజ్ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా నరేశ్‌రాజ్‌ను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రిన్సిపాల్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రేపటి బీసీ బంద్‌కు వ్యాపార, విద్య సంస్థల ప్రతినిధులు సహకరించాలి

**వ్యాపార సంఘాల ప్రతినిధులను కోరిన బీసీ సంఘాల ప్రతినిధులు**



**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** రేపు నిర్వహించనున్న బీసీ బంద్ కు వ్యాపార సంస్థలు సహకరించాలని కోరుతూ బీసీ సంఘాల ప్రతినిధులు వికారాబాద్ పట్టణంలోని వ్యాపార సంస్థల సంఘాలను, విద్యాసంస్థల యజమానులను గురువారం కలిసి బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా లైబ్రరీ చైర్మన్ గుడిసె లక్ష్మణ్ ,జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే.యాదగిరి యాదవ్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు శ్రీనివాస్ గౌడ్ ,కొంపల్లి శ్రీనివాస్ గౌడ్, బిఆర్.శేఖర్, గంగారం వెంకట్, అడ్వకేట్ లక్ష్మణ్ ,పి. శ్రీనివాస్ ముదిరాజు,మాజీ సర్పంచ్ వెంకట దాసు, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాండు ముదిరాజ్, బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు శంకర్ యాదవ్ ,కోడి లక్ష్మణ్ ముదిరాజ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలి.. హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్



**ఇందిరమ్మ ఇండ్లను పరిశీలిస్తున్న హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్**

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ దశరథ్ సింగ్ రాథోడ్, డిఈ సయ్యద్ ముక్రం బాబా పేర్కొన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోని కామునిపల్లిలో ఇందిరమ్మ ఇండ్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గూడు లేని పేదోడి కోసం ప్రభుత్వం ఇళ్లను అందిస్తుంది అన్నారు. లబ్ధిదారులు త్వరితగతిన పూర్తి చేసి ప్రభుత్వం విడతల వారిగా అందిస్తున్న డబ్బులను సద్వినిగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ నాయక్, డిసిసి ఉపాధ్యక్షుడు బోలుసాని భీంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, గ్రామ కమిటీ అధ్యక్షుడు మోర వెంకటయ్య, నాయకులు మల్లేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లింగంపల్లి ఫామ్ హౌస్‌లో ముజ్రా పార్టీ భగ్నం

- 8 మంది, యువతీ, 25 మంది యువకులు అరెస్టు
- రూ. 2.45లక్షల నగదు, 11 కార్లు స్వాధీనం


పోలీసులు స్వాధీనం చేసుకున్న కార్లు




ఎంఎల్‌సీ స్టిక్కర్ ఉన్న బీఆర్ఎస్ నాయకుడి కారు

**మంచాల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16) :** మండలంలోని లింగంపల్లి గ్రామ శివారులోని సప్తగిరి ఫామ్ హౌస్‌లో కిట్టి పార్టీ పేరుతో నిర్వహిస్తున్న ముజ్రా పార్టీని పోలీసులు భగ్నం చేశారు. పక్కా సమాచారంతో మంచాల పోలీసులు బుధవారం రాత్రి ఫామ్ హౌస్‌పై దాడి చేసి 8 మంది యువతులను, 25 మంది యువకులను అదుపులోకి తీసుకున్నారు. మద్యం సేవిస్తూ యువతులు అర్ధనగ్నంగా నృత్యాలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి రూ. 2.45 లక్షలు, 11 కార్లు, 25 మొబైల్ ఫోన్లు, మద్యం బాటిళ్లను స్వాదీనం చేసుకొని పట్టుబడిన వారిని మంచాల పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మధు తెలిపారు.




**★ జూబ్లిహిల్స్ ఎన్నికల నేపథ్యంలో ముజ్రా పార్టీ.?**

జూబ్లిహిల్స్ ఎన్నికల నేపథ్యంలో ఈ ముజ్రా పార్టీ నిర్వహించినట్లు సమాచారం. కిట్టీ పార్టీ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు, అశ్లీల నృత్యాలు చేస్తూ.. యువకులు మధ్యం మత్తులో మునిగిపోయారు. పార్టీ జరుగుతున్న సమయంలో యువతులు మద్యం సేవించి అర్ధనగ్నంగా నృత్యాలు చేస్తుండగా, యువకులు మధ్యం మత్తులో మునిగిపోయారు.

**★ బారీగా డబ్బు, మద్యం బాటిల్స్ స్వాదీనం**

ఫామ్ హౌస్‌లో ముజ్రా పార్టీ కోసం పెద్ద ఎత్తున డబ్బు, మద్యం బాటిల్స్‌ను స్వాదీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పట్టుబడిన వారిలో రాజకీయ ప్రముఖులు ఉన్నట్లు సమాచారం.

పట్టుబడిన వారు బడా రాజకీయ నేతలు కావడంతో వారిని మీడియా కంట పడకుండా ఒక్కొక్కరిని పోలీస్ స్టేషన్ నుండి పంపించేశారు. మీడియా ప్రతినిధులకు ఏ మాత్రం సమాచారం కూడా ఇవ్వడానికి నిరాకరించారు. ముజ్రా పార్టీ నిందితుల పట్ల పోలీసులు చూపించిన ప్రేమ పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మంచాల పోలీస్ స్టేషన్‌లో పేదలకు ఓ న్యాయం, బడా నాయకులకు మరో న్యాయం అన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఓల్డ్ ఏజ్ హెూమ్స్, ఆటిజం సెంటర్లలో ప్రమాణాలు తప్పనిసరి

- అదనపు కలెక్టర్ రాధికా గుప్తా
- అంగన్వాడీల పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలపై రాష్ట్ర టీం పరిశీలన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 16):** మహిళా, శిశు, దివ్యాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓల్డ్ ఏజ్ హెూమ్స్ మరియు ఆటిజం సెంటర్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ రాధికా గుప్తా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధికా గుప్తా మాట్లాడుతూ, "ప్రతి ఓల్డ్ ఏజ్ హెూమ్ మరియు ఆటిజం సెంటర్ ప్రభుత్వం నిర్ణయించిన ప్రమాణాలకు అనుగుణంగా నడవాలి. వృద్ధులు, ప్రత్యేక అవసరాలున్న పిల్లలు సురక్షిత వాతావరణంలో ఉండేలా అవసరమైన సదుపాయాలు, భద్రతా చర్యలు తప్పనిసరిగా ఉండాలి. లోపాలు ఉన్నచోట వెంటనే సరిదిద్దాలని" సంబంధిత నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేశారు.ఇదే క్రమంలో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల అమలుపై రాష్ట్ర స్థాయి టీమ్ పరిశీలన చేపట్టింది. టీమ్ సభ్యులు అంగన్వాడీల్లో బోధనా విధానం, పిల్లల హాజరు, శిశు సంరక్షణ, కేంద్రాల నిర్వహణ వంటి అంశాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారిణి శారద, సీడీపీఓలు, అంగన్వాడీ సూపర్వైజర్లు, మరియు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.







# దరఖాస్తులకు ఆహ్వానం...

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ, విద్యార్థులు, గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు, ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా వికారాబాద్ తెలంగాణా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల కొత్త గడి (బాలికల) గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్, ర్యాంకు ధ్రువీకరణ పత్రాలు, ఆదాయం సర్టిఫికెట్ లకు సంబంధించి నకలు ప్రతులు జత పరచాలని సూచించారు.

# కొడంగల్‌లో అగ్రికల్చర్ కాలేజ్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం...




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో వ్యవసాయ శాఖ కళాశాల(అగ్రికల్చర్ కాలేజ్)ఏర్పాటు కు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం నాడు జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో కొడంగల్ ప్రాంతం విద్య వ్యవస్థ పరంగా మరింత అభివృద్ధి చెందనుంది.

# నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

- బీజేపీ మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ శ్రీరాములు యాదవ్



**కందుకూరు, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16):** గ్రామీణ ప్రాంత ప్రజలకు తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యసేవలు అందించాలని రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జీ అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. గురువారం కందుకూరు మండలం కొత్తగూడ గేట్ సమీపంలో సెవెన్ స్టార్‌మల్టీ స్పెషాలిటీ హస్పిటల్ ప్రారంభోత్సవంలో రిబన్ కట్ చేసి ప్రారంభించారు. అత్యాధునిక సౌకర్యాలు కల్పిస్తూ ఉత్తమ వైద్య సేవలు అందించి పేరుప్రఖ్యాతలు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం శేఖర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, తాజా మాజీ సర్పంచ్‌లు సాధ మల్లారెడ్డి, గౌర ప్రభాకర్, కృష్ణ గౌడ్, ఓబీసీ మోర్చ నాయకులు ఎగ్గిడి సత్తయ్య, మాజీ ఎంపీటీసీ బక్క మల్లేష్, ఉపాధ్యక్షులు సురసాని భూమిరెడ్డి, సీనియర్ నాయకులు ఇంద్రకంటి రవీందర్ గౌడ్, వెంకట్‌రెడ్డి,డిల్లీ అనిల్, కె.నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు హైకోర్టు స్టే ఇచ్చినందుకు

# నిరసనగా ఈనెల 18న రాష్ట్ర బంద్...

- రాష్ట్ర బంద్‌కు అందరూ సహకరించాలి
- రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బిఆర్ కృష్ణ ముదిరాజ్

**వికారాబాద్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** స్థానిక సంస్థలలో బీసీలకు ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు స్టే ఇచ్చినందుకు, నిరసనగా ఈనెల 18న శనివారం రాష్ట్ర బంద్ జరపాలని, ఈ బందుకు స్వచ్ఛందంగా కాలేజీలు, స్కూల్స్, బస్సులు, షాప్స్ అందరూ సమాఖ్యంగా సహకరించాలని ఈ బంధు, బంద్ ఫర్ జస్టిస్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి ఆర్ కృష్ణ ముదిరాజ్ అన్నారు. ఈ బంద్ మన అభివృద్ధికి నాంది అని ప్రభుత్వానికి ఇది గుణపాఠమని అన్నారు. బిసి రిజర్వేషన్ ను ఆపడం బీసీల నోటి కాడి ముద్ద లాక్కోవడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకం, భారతదేశ చరిత్రలో ఎలక్షన్ నోటిఫికేషన్ ఇచ్చిన తర్వాత స్టే ఇవ్వడం జరగలేదని, మొదటిసారి న్యాయ చరిత్రలో ఇలా బీసీలపై అన్యాయంగా స్టే ఇచ్చారన్నారు. నోటిఫికేషన్‌తో వేలాది మంది నామినేషన్లు దాఖలు చేశారని, ఇటువంటి పరిస్థితుల్లో కోర్టు స్టే ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు. కేసు నాలుగు రోజులుగా కోర్టులో నడుస్తుంది ఇస్తే మొదటి రోజే ఇవ్వాలి, కానీ రెండుసార్లు స్టే ఇవ్వబోమని కోర్టు ఇవ్వడానికి నిరాకరించింది,నోటిఫికేషన్ ఇచ్చిన తరువాత స్టే ఇచ్చారు ఇది అత్యంత బాధాకరమైన విషయం అన్నారు.రిజర్వేషన్ల కేసులో 30 బీసీ సంఘాలు ఇంప్లీడ్ కేసులు వేశారు,పిటిషనర్ల వాదన కూడా వినకుండా స్టే ఎలా ఇస్తారని ఇది బీసీల దురదృష్టమని ప్రభుత్వాల నిర్లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.బీసీలను అవమానపరిచారని దీనికి భారీ మూల్యం చెల్లిస్తారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు మద్దతుగా కలిసి రావాలని పిలుపు ఇచ్చారు.ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల సందర్భంగా 50% సీలింగ్ ను సుప్రీంకోర్టు ఎత్తివేసిందని,సమయం సందర్భాన్ని బట్టి 50 శాతం సడలించాలని ఆదేశాలు ఉన్నాయని, అగ్రకులాలకు రిజర్వేషన్లపై ఈ కేసు సందర్భంగా 50% సీలింగ్ ఎత్తి వేశారన్నారు. బీసీ కేసు సందర్భంగా ఎత్తివేయడానికి అభ్యంతరం ఏమిటి...? అన్నారు. రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం సీలింగ్ కు అర్థం హేతుబద్ధత లేదని, ఎందుకంటే విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లకు "మెరిట్" దెబ్బ తింటుందని చేసే వాదనకు కొంతవరకు హేతు బద్ధత న్యాయం ఉందన్నారు. మండల్ కమిషన్ కేసులో కూడా రాజకీయ, విద్య, ఉద్యోగాలకు "మెరిట్" యుంటుందని 50 శాతం సీలింగ్ ప్రస్తావన యుంది. చదువు రాని వారు కూడా ఎన్నికలలో పోటీ చేస్తారు. అలాంటప్పుడు ఈ రాజకీయ రిజర్వేషన్లకు 50 శాతం నిబంధనకు ఎలాంటి హేతుబద్ధమైన కారణం లేదు. ఇది పూర్తి అసంబద్ధమైనది.బీసీ రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లో పార్టీ పరంగా ఒప్పుకోము అని ఆయన కడాకండిగా




చెప్పారు.రిజర్వేషన్లు 20 శాతం కు తగ్గించి ఎన్నికలకు పోతే, బీసీలు యుద్ధం చేయవలసి వస్తుందని,ఆ పరిస్థితి ప్రభుత్వం తీసుకురావద్దని, మరియు,ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించబోమని హెచ్చరించారు. పార్టీ పరం ఇస్తే బీసీలకు అన్యాయం జరుగుతది బీసీలకు ఆర్థిక స్తోమత అంతంత మాత్రమే, కాబట్టి, 42 శాతాన్ని పార్లమెంట్లో బిల్లు పెట్టి 9 నైన్త్ షెడ్యూల్లో పెట్టి తమిళనాడు రాష్ట్రం మాదిరిగా రాజ్యాంగ భద్రత కల్పించండి. తెలంగాణ బీసీలకు రాజకీయ రాజ్యాంగ రక్షణ కల్పించాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

# విద్యాసంస్థలను కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలి

- జేఏసీ ఆధ్వర్యంలో ప్రతిపాదిత ప్రాంతంలోనే పెట్టాలని డిమాండ్
- విద్యాసంస్థల తరలింపుకు నిరసనగా కొడంగల్‌లో బంద్

**కొడంగల్, మేజర్ న్యూస్ (అక్టోబరు 16):** కొడంగల్‌కు మంజూరైన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ఇతర ప్రాంతాలకు తరలించకుండా కొడంగల్‌లోనే ఏర్పాటు చేయాలని గురువారం కొడంగల్ అభివృద్ధి, పరిరక్షణ ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో కొడంగల్ బంద్ కు పిలుపునిచ్చారు. స్థానిక వినాయక చౌరస్తా నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో వ్యాపారస్తులు, ప్రజలు, వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ చౌరస్తాలో జేఏసీ కమిటీ కో కన్వీనర్ లక్ష్మీనారాయణ గుప్త, కో కన్వీనర్లు జి.సురేశ్‌కుమార్, ఎరన్‌పల్లి శ్రీనివాస్, రమేశ్‌బాబు, కమిటీ సలహాదారులు దామోదర్‌రెడ్డి, మధుసూదన్‌యాదవ్ తదితరులు మాట్లాడుతూ కొడంగల్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన రేవంత్‌రెడ్డి సీఎం కావడంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని భావించిన ప్రజలు మంజూరైన విద్యాసంస్థలను ఇతర ప్రాంతాలకు తరలించడంతో ఈ ప్రాంతానికి అన్యాయం జరుగుతుందన్నారు. విద్యాసంస్థల తరలింపు నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలన్నారు. మంజూరైన మెడికల్, వెటర్నరీ కళాశాలలు, పాత కొడంగల్‌లో ఇంటిగ్రేటెడ్ గురుకులాలను ప్రతిపాదిత ప్రాంతంలోనే ఏర్పాటు చేయాలన్నారు.

ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు, వ్యాపారులు, ప్రజలు పాల్గొన్నారు.








## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయం

### సాల్వీడు జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంచందర్



**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16)** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని సాల్వీడు జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాంచందర్ పేర్కొన్నారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కుషాయిగూడ లో జరిగిన 69 స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ టోర్నమెంట్‌లో సాల్వీడ్ విద్యార్థులు సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావటం జరిగింది. అండర్ 14 బాలికల విభాగంలో కే.లావణ్య, అండర్ 17 బాలికల విభాగంలో కే. సింధు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రంగారెడ్డి జిల్లా తరపున రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడలకు ఎంపికయ్యారు. గురువారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులను, విద్యార్థుల క్రీడా అభ్యున్నతికి కృషి చేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు కేశవులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష్ నర్సింహులు, పాఠశాల ఉపాధ్యాయుల మన్నన్, తులసి నాయక్, రమేష్ కుమార్, ప్రసాద్, సంతోషి పాల్గొన్నారు.

## వినియోగదారులకు గుడ్‌న్యూస్..

### కరెంట్ బిల్లులు ఇక ఫోన్‌పే,గూగుల్‌పేలో చెల్లించొచ్చు

### బిల్లు చెల్లించకపోతే..కరెంట్ కనెక్షన్ కట్



యాలాల,మేజర్ న్యూస్ :(అక్టోబర్ 16) మండలం పరిధిలోని దౌలాపూర్ విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో దౌలాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రజలకు ఎవరైనా విద్యుత్ వినియోగదారులు ఇంటి కరెంట్ బిల్లులు పెండింగ్‌లో ఉంటే వెంటనే మీ ఫోన్‌లో ఉన్నటువంటి అప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించాలని దౌలాపూర్ లైన్ మెన్ అంజి తెలిపారు. వారు బిల్లులు చెల్లించని వారికి ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా విద్యుత్ కనెక్షన్ కట్ చేయబడునని తెలిపారు.కావున విద్యుత్ వినియోగదారులు వెంటనే తమ పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**యాలాల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16):** మండల పరిధిలోని కొకట్ గ్రామానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది.. ఎస్ఐ విఠల్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. కొకట్ పెంటప్ప (45) వ్యవసాయం పని చేస్తుంటాడు. మద్యానికి బానిస అయ్యాడు.భార్య తనని వదిలి పుట్టింటికి వెళ్లిందని మద్యంకి అలవాటు పడి ఎటువంటి పని చేయకుండా ఇంటి వద్దనే ఉంటూ డబ్బులు సరిగ్గా ఉండకపోవడంతో, భార్య పుట్టింటికి వెళ్ళిందని మనసులో పెట్టుకొని మనస్థాపం చెంది గ్రామంలోని తనకు చెందిన పశువులు కట్టే ప్రదేశంలో చెట్టుకి ఉరి వేసుకొని చనిపోయాడు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
17 అక్టోబర్ 2025

# కందుకూరు లయన్స్ క్లబ్ 19 అధ్యక్షునిగా విఠల్‌రెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్(అక్టోబర్ 16):లయన్స్ క్లబ్ ఆఫ్ కందుకూరు 19 వ అధ్యక్షునిగా సురసాని విఠల్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం నూతన ఆఫీసు బేరర్లతో కలిసి జిల్లా మాజీ గవర్నర్ చెన్నకిషన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యదర్శిగా జగదీశ్వర్‌రెడ్డి,కోశాధికారి కంచకూరి వెంకటేశ్వర్లుగుప్త, మొదటి ఉపాధ్యక్షునిగా చెన్నకిషన్‌రెడ్డి, ప్రజాసంబంధాల అధికారిగా డాక్టర్ మహేంద్ర కుమార్‌రెడ్డి, ఎల్ఐసి ఆఫ్ కోఆర్డినేటర్ రామ్‌రెడ్డి,జిఎస్టి కోఆర్డినేటర్‌గా వెంకటరంగారెడ్డి, జిఎంటీ కోర్డానేటర్‌గా జి.దీపారెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీధర్, టెమర్‌గా టంకరి కేశవరెడ్డి,టెయిల్ ట్విస్టర్‌గా గంట రామ్‌రెడ్డిలతో ప్రమాణం స్వీకారం చేశారు.క్లబ్ డైరెక్టర్లుగా ఏనుగు జంగారెడ్డి, ఐనవోలు రామ్‌గోపాల్‌రెడ్డి,సత్యనారాయణరెడ్డి, డాక్టర్ సత్తు ధర్మారెడ్డి,బి.కొండల్‌రెడ్డి, తదితరులు ఎన్నికయ్యారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మహేంద్రకుమార్‌రెడ్డి మాట్లాడుతూ... తన సొంత క్లబ్ ఇన్స్టాలేషన్‌లో ముఖ్య అతిథిగా రావడం గర్వంగా ఉందని,తన గెలుపుకోసం కృషి చేసిన ప్రతి క్లబ్ సభ్యునికి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా క్యాబినెట్ కోశాధికారి తాళ్ల అంజయ్య,జిల్లా క్యాబినెట్ కోశాధికారి బీఆర్ రామ్‌రెడ్డి,రీజన్ చైర్మన్ ఎస్ జనార్ధన్‌రెడ్డి, జోన్ చైర్మన్ జూలూరి లింగయ్య, ఆమనగల్లు క్లబ్ సభ్యులు రమేష్,గంప శ్రీనివాస్ గుప్త, గుండ్ర సుధాకర్‌రెడ్డి, టంకరి రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సరికొండ పాండు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వర్కర్స్ ,ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డి.కిషన్ ఎన్నిక

తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 16) : తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ మరియు ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులుగా తుర్కయంజాల్ మున్సిపల్ పట్టణానికి చెందిన సిఐటియు కార్మిక నేత డి.కిషన్ ఎన్నికయ్యారు.అక్టోబర్ 14, 15వ తేదీల్లో తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలో జరిగిన యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభల్లో రాష్ట్రంలోని వివిధ మున్సిపాలిటీల నుండి ప్రతినిధులుగా వచ్చిన 500 మంది కార్మిక నేతలు నూతన రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ గా 31 మందితో కలిపి 130 మందిని యూనియన్ రాష్ట్ర నూతన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా నుండి నూతన రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన డి.కిషన్ మాట్లాడుతూ విద్యార్థి దశనుండే ఏళ్ళ తరబడి విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో అనేక అలుపెరగని పోరాటాలు చేశామని, అదే విధంగా ఇప్పటికి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తనవంతు బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని అన్నారు. ఏళ్ళ తరబడి కార్మిక సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్న తనను యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు మహాసభ ప్రతినిధులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.భవిష్యత్తులో కార్మిక సమస్యలపై మరింత బాధ్యతగా, అలుపెరగని పోరాటాలకు, ఉద్యమాలకు శ్రీకారం చుడతానని, నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతానన్నారు.రంగారెడ్డి జిల్లాలో 15 మున్సిపాలిటీలు మూడు మున్సిపల్ కార్పొరేషన్లలో పనిచేస్తున్న సుమారు 3000 మంది ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారమే తన ధ్యేయంగా పని చేస్తానన్నారు.మున్సిపల్ కార్మికులందరికీ కనీస వేతనం 26 వేల రూపాయల అమలుకై జిల్లాలోని అన్ని మున్సిపల్ కార్మికులందరిని సంఘటితం చేసి పోరాటాలను ఉధృతం చేస్తానన్నారు. అదేవిధంగా పెరుగుతున్న జనాభా విస్తరిస్తున్న కాలనీలలో విధులు నిర్వహించేందుకు ఇటీవల కాలంలో అన్ని మున్సిపాలిటీల్లో కాంట్రాక్టు పేరుతో కొత్త కార్మికులను తీసుకొని వారికి సరైన వేతనాలు ఇవ్వకుండా ఎలాంటి చట్టాలు అమలు చేయ కుండా వారి శ్రమను దోచు కుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కొత్త పాత అనే తేడా లేకుండా కార్మికులందరికీ సమాన హక్కులు కల్పించాలన్నారు. కార్మికులందరికీ వారాంతపు సెలవులతో పర్మినెంట్ కార్మికుల వలె సహజంగా ఉన్న సెలవులు కూడా ఇవ్వాలని, చట్టబద్ధంగా రావలసిన ఈఎస్ఐ, ఈపీఎఫ్, బోనస్, గ్రాట్యూటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కోసం భవిష్యత్తు పోరాటాలను నిర్మిస్తామని, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ రంగంలో బలమైన కార్మిక సంఘంగా సిఐటియు ను అభివృద్ధి చేస్తామని అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, పొంతనలేని 42/ రిజర్వేషన్లు సుప్రీం ధమాల్

- బిసిలను నమ్మించి మోసం చేసిన అగ్రవర్ణాలు - జిల్లా బిసి సేన మహిళా కమిటీ సభ్యులు జయ శ్రీకాంత్



జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్: 16): గత ఎమ్మెల్యే ఎలక్షన్లలో ఇచ్చిన బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు మా ప్రభుత్వం అధికారంలో కి వస్తె అమలు చేస్తామని కల్లబొల్లి మాటలతో బి సి లను నమ్మించి మోసం చేశారని జయ శ్రీకాంత్ విమర్శిం చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కులగణన ప్రకారం బి సి లకు 56 శాతం రిజర్వేషన్లు రావల్సిందని, కానీ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు అసెంబ్లీలో బిల్లు ఆమోదం పొందిన ట్టు చేసి నారాని అమే అవేదన వ్యక్తం చేశారు. మన బి సి లాము ఎవ్వరినీ అడుక్కునే పరిస్థితి లేదు అని అమే అన్నారు. ఎల్లుండి జరుగబోయే బి సి బంద్ ను విజయవంతం చేయాలని అమే కోరారు. మన హక్కు మనమే సాధించుకోవాలని జయ శ్రీకాంత్ పిలుపు నిచ్చారు. ఇలాంటి పార్టీలకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల లో బీ సీ లు అందరూ ఏక తాటిపైకి రావాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ ము స్పందించి బి సి ల రిజర్వేషపై గట్టిగా పోరాడాలని అమే తెలిపారు.

## చౌదరి గూడెం మండల ములోనీ కళ్యాణ లక్ష్మి, షాధి ముబారక్ చెక్కుల పంపిణీ

**▶▶ ప్రజాపాలన లో లబ్దిదారుల కళ్ళలో ఆనందం ▶▶ ఎమ్మెల్యే శంకర్ చేతుల మీదుగా 69 మంది లబ్ధిదారుల చెక్కుల పంపిణీ**

జిల్లేడు– చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( అక్టోబర్: 16): గురువారం నాడు షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్ర. మానికి మండల తహసీల్దార్ జగదీశ్వర్, మండల పార్టీ అధ్యక్షుడు రాజు, తాలూకా బి సి సెల్ అధ్యక్షుడు చంద్రశేఖర్, మాజీ ఎం పి టి సి సత్యనారాయణ రెడ్డి, చెందు నాయక్, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.



## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఉపేందర్



మహేశ్వరం, మేజర్‌న్యూస్ (అక్టోబరు 16) : బీజేపీ మండల ప్రధాన కార్యద ర్శిగా మండంలోని డబిల్ గూడ గ్రామా నికి చెందిన బుత్తుల ఉపేందర్‌ను మండ లశాఖ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం పత్రిక ప్రకటనలో తెలిపారు. ఉపేందర్ కార్యకర్త స్థాయి నుండి డబిలగూడ బీజేపీ గ్రామ అధ్యక్షులుగా రెండు పర్యాయలు ఏకగ్రీవంగా ఎన్నికై పార్టీకి సేవలు అందించారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి మండల పార్టీ అధ్యక్షులు టీ యదేశ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా నియమించారు.ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయ చేస్తానని అన్నారు. ఈపదవీకి సహకరించిన అందెల శ్రీరాములు యాదవ్ , బస్వా పాపయ్య గౌడ్, జు.అనంతయ్య గౌడ్, మిద్దె సుదర్శన్ రెడ్డి ,అయిళ్ల యాదయ్య గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్, కుండే వెంకటేష్,చెంద్రయ్య,దేశ్య కుండే కుమార్ ధన్యవాలు తెలిపారు.

## పోషకాహారంతోనే సంపూర్ణారోగ్యం



మహేశ్వరం,మేజర్‌న్యూస్ (అక్టోబరు 16): గర్భిణులు,బాలింతలు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని పోషకాహారంతోనే పిల్లలు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఎదుగుతారని ఐసిడిఎస్ మహేశ్వరం సెక్టారు సుపర్వైసర్ బొక్క సువర్ణ అన్నారు. గురువారం మండంలోని మోహబ్బత్ నగర్ గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గర్భిణులకు బాలింతలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి మైత్రి, అంగన్ వాడి టీచర్,గర్బిణి, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## బిసి బంద్ విజయవంతం చేయాలి

**మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్‌యావ్**



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16) : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు స్టే ఇచ్చినందుకు నిరసనగా ఈ నెల 18న రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ ఆద్వర్యంలో చేపట్టే బందులో సకల జనులు పాల్గొని విజయ వంతం చేయాలని తలకొండపల్లి మాజీ ఎంపిపి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్‌యాదవ్ పలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడుతూ 4శాతం ఉన్న అగ్రవర్గాలకు 10శాతం రిజర్వేషన్‌లు 56శాతం ఉన్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడానికి మనసొప్పని అగ్రవర్ణ పాలకులు మనం వాళ్ల నుండి అడుక్కోవడం కాదు మన హక్కు మనకి కావాలని అడుగుదాం అనే నినాదం అని మనం ఎంతో మనకు అంత అనే నినాదంతో మన హక్కు మనమే నెరవేర్చుకుందామని పార్టీలకు అతీతంగా బిసి బందుకు అన్ని కులాల వారు అన్ని వర్గాలవారు సహకరించాలని శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం నాయకులు జోలం వెంకటయ్యయాదవ్, గుండ్రాతి లింగంగౌడ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల హక్కు... ప్రభుత్వ బాధ్యత!

- సమాచార హక్కు చట్టంపై అవగాహన సదస్సు
- తహసీల్దార్ భూపాల్ స్పష్టత



**మేడ్చల్,మేజర్ న్యూస్ (అక్టోబర్,16):** ప్రజల హక్కులను కాపాడడం, ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యత అని మేడ్చల్ తహసీల్దార్ భూపాల్ పేర్కొన్నారు. మేడ్చల్ తహసీల్దార్ కార్యాలయంలో ఆయన ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం–2005 (RTI) పై అవగాహన సదస్సు గురువారం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా, కార్యక్రమంలో అధికారులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ భూపాల్ మాట్లాడుతూ, "సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు లేదా సంస్థల నుండి తాము కోరిన సమాచారాన్ని అడిగి తెలుసుకునే హక్కు సమాచార హక్కు చట్టం ద్వారా కల్పించబడింది. 2005 అక్టోబర్ 12న కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చింది. ప్రజలకు సరైన సమాచారం అందడం వలన ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరుగుతుంది, అధికారుల పనితీరులో నిబద్ధత, పారదర్శకత వస్తుంది. ప్రతి పౌరుడు ఈ చట్టాన్ని తెలుసుకొని తన హక్కును వినియోగించుకోవాలి" అని తెలిపారు. టీం ఫర్ గుడ్ గవర్నెన్స్ సొసైటీ రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గుప్తా మాట్లాడుతూ, "సమాచార హక్కు చట్టం ప్రజల చేతుల్లో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీన్ని సమర్థవంతంగా వినియోగిస్తే ప్రభుత్వ శాఖల పనితీరుపై ప్రజలు పర్యవేక్షణ చేయవచ్చు. అయితే ఇంకా ప్రజల్లో ఈ చట్టంపై అవగాహన పెంపొందించే ప్రయత్నాలు అవసరం" అని సూచించారు.

రాష్ట్ర అధ్యక్షుడు తలారి చందర్ ముదిరాజ్, మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ఆజాం, డిప్యూటీ తహసీల్దార్‌లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొని ఈ చట్టం అమలు ప్రాముఖ్యతపై చర్చించారు.

# ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన పెంపొందించుకోవాలి...

**స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య**



**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(అక్టోబర్, 16):** మెరుగైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ శాస్త్రీయ ఆలోచన పెంపొందించు కోవాలని స్ఫూర్తి ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుంటోళ్ళ యాదయ్య అన్నారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్ సంస్కృతి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులతో స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న శాస్త్రీయ ఆలోచనతో సామాజిక మార్పు కోసం మనం కార్యక్రమాల పట్ల ఇంటరాక్టివ్ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ మేరకు యాదయ్య మాట్లాడుతూ ప్రజలు తన స్వార్థం తో సామాజిక బాధ్యతను విస్మరిస్తున్నారని, నేడు యువతలో శాస్త్రీయ ఆలోచన విధానం కొరవడిందని తెలిపారు. స్ఫూర్తి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శాస్త్రీయ ఆలోచనతో చేపడుతున్న 10 అంశాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం సంస్కృతి కళాశాల ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హరి ప్రసాద్ మాట్లాడుతూ సామాజిక శ్రేయస్సు కోసం పనిచేస్తున్న సంస్థలతో ఎన్ఎస్ఎస్ కలసి పని చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి ఆర్గనైజేషన్ సభ్యులు పరుశురాం, ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# శామీర్‌పేట పెద్ద చెరువు వ్యర్థాల మయం
# దుర్వాసనతో ప్రజల ఇబ్బందులు!

- వినాయక, దుర్గామాత నిమజ్జనాల తరువాత చెరువు చెత్తతో కప్పుకుంది
- మున్సిపల్ అధికారులు చేతులు ఎత్తేశారు శుభ్రతకు ప్రజల డిమాండ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (అక్టోబర్, 16):** తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని శామీర్‌పేట పెద్ద చెరువు ప్రస్తుతం చెత్తకుప్పలా మారిపోయి ప్రజలు, పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వినాయక చవితి, దుర్గామాత నవరాత్రి నిమజ్జనాల అనంతరం చెరువులో పేరుకుపోయిన పూలమాలలు, విగ్రహ అవశేషాలు, ప్లాస్టిక్ వస్తువులు ఇంకా తొలగించకపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోంది. చెరువులోని నీరు కలుషితమై మలిన జలాలుగా మారిపోగా, పరిసరాలు అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి.

**నిమజ్జనాల తర్వాత నిర్లక్ష్యం:**

ఇటీవలి వినాయక చవితి సందర్భంగా మండల పరిసర గ్రామాల ప్రజలతో పాటు నగరవాసులు కూడా పెద్ద సంఖ్యలో వచ్చి గణనాథ విగ్రహాలను చెరువులో నిమజ్జనం చేశారు. ఆ తర్వాత దుర్గామాత నవరాత్రులలో కూడా అమ్మవారి విగ్రహాలను ఇక్కడే నిమజ్జనం చేశారు. నిమజ్జన సమయంలో ఏర్పాట్లపై అధికారులు చూపిన చురుకుదనం అనంతరం పూర్తిగా కనుమరుగైందని స్థానికులు వాపోతున్నారు.

**పర్యాటకులకు ఇబ్బందులు, ప్రజల అసహనం:**

ఇటీవలి వర్షాలతో చెరువు నీరు నిండిపోవడంతో పాటు, వ్యర్థాలు తేలుతూ చెరువు అంతా చెత్తతో కప్పుకుపోయింది. చెరువుకు ఆనుకుని ఉన్న రాజీవ్ రహదారి పక్కన వాహనదారులు కుటుంబ సభ్యులతో కాసేపు ఆగి విశ్రాంతి తీసుకోవాలనుకుంటే, దుర్వాసనతో తట్టుకోలేక వెనుదిరుగుతున్నారు. పర్యాటకులు, స్థానికులు చెరువు పట్ల ఉన్న నిర్లక్ష్యంపై మండిపడుతున్నారు.

# కార్యకర్తల అభిప్రాయ సేకరణతోనే డిసిసి ఎన్నిక

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బలోపేతం చేయాలి
- ఏఐసీసీ ఇన్చార్జి సూరజ్ సింగ్ ఠాగూర్



**యాలాల మేజర్ న్యూస్:(అక్టోబర్ 16)** తెలంగాణ కాంగ్రెస్ ప్రదేశ్ కమిటీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల ప్రకారం డిసిసి అధ్యక్షులు,పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి సూచనల మేరకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో కొకట్ వెంకొబ ఫంక్షన్ హాల్‌లో యాలాల్, బషీరాబాద్ మండలాల నాయకులతో కాంగ్రెస్ పార్టీ "సంస్థాగత నిర్మాణ జిల్లా స్థాయి సంఘటన్ సృజన్ అభియాన్" సమావేశం నిర్వహించారు..డిసిసి అధ్యక్ష పదవి కోసం దరఖాస్తులను స్వీకరించారు.

తాండూర్ నియోజకవర్గం నుండి ధారాసింగ్,ఉత్తమ్ చంద్, శంకరప్ప డిసిసి అధ్యక్ష పదవికి దరఖాస్తు చేసుకున్నారు.అనంతరం బూత్ స్థాయి కార్యకర్తలతో ఏఐసీసీ ఇన్‌చార్జ్ సూరజ్ సింగ్ ఠాగూర్ మాట్లాడి,పార్టీ బలపర్చడంలో ప్రతి కార్యకర్త పాత్ర కీలకమని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఏఐసీసీ తరపున ఇన్‌చార్జ్‌గా సూరజ్ సింగ్ ఠాగూర్ టీపీసీసీ బెల్లయ్య నాయక్ ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత యాలాల బషీరాబాద్ మండలాల నాయకులు పాల్గొన్నారు..



# విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన



**కీసర,మేజర్ న్యూస్,(అక్టోబర్ 16):** గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితులలో ప్రాణాలను కాపాడటానికి ఉపయోగపడే కార్డియోపల్మనరీ రిసక్సిటేషన్ (CPR)పై కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ. ఎం.అర్. ఐ గ్రీన్ హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో ఈ సదస్సుల నిర్వహించడం జరిగింది. సదస్సు ఉద్దేశ్యం, అత్యవసర పరిస్థితులలో గుండె ఆగిన వారికి ప్రాథమిక చికిత్స అందించడం ఎలాగో ప్రజలకు శిక్షణ ఇవ్వడం. ప్రజలకు సీపీఆర్ గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యమని తెలిపారు. అనంతరం 108 వాహన సేవలు వివరిస్తూ అత్యవసర సమయాల్లో వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 108 వాహన ఈ.ఏం.టి శివ నాగేశ్వర రావు, పైలెట్ ప్రభాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ కర్రె గణేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# హనుమాన్ దేవాలయ భూమిని కాపాడాలి : బిజెపి హెచ్చరిక

**"బడంగ్‌పేట్‌లో అక్రమ కబ్జాలపై బీజేపీ ఆందోళన" "అధికారుల నిర్లక్ష్యంపై పార్టీ నేతల తీవ్ర విమర్శలు"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్ గూడ (సర్వే నంబర్లు 56, 57) విద్యా విహార్ కాలనీలో ఉన్న శ్రీ సీతారామ ఆంజనేయ కమిటీ వెంచర్ భూమిపై అక్రమ కబ్జాలు జరుగుతున్నాయనే ఆరోపణలపై బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. 1987లో ఏర్పాటైన ఈ వెంచర్‌లో 17 ఎకరాల విస్తీర్ణంలో భూమిని కేటాయించగా, అప్పట్లో ఉన్న హనుమాన్ దేవాలయం, పాత బావి కోసం ఆ భూముల నిర్వాహకులు ప్రత్యేకంగా 1,025 గజాల భూమిని దేవాలయ అవసరాల కోసం కేటాయించారని స్థానికులు పేర్కొన్నారు. అయితే 2016లో కొందరు భూకబ్జాదారులు బావిని పూడ్చివేసి, నకిలీ పత్రాలు సృష్టించి బై నంబర్లతో అక్రమ నిర్మాణాలు ప్రారంభించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారని భారతీయ జనతా పార్టీ పలువురు నాయకులు విమర్శించారు. ఈ విషయమై ప్రజలు, కమిటీ సభ్యులు పలుమార్లు కలెక్టర్, ఆర్డీవో, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ, చర్యలు నామ మాత్రంగానే జరిగాయని బాధితులు వెల్లడించారు. ఈ నేపథ్యంలో బడంగ్‌పేట్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, నాయకులు రామిడి వీర కర్ణ రెడ్డి నేతృత్వంలో పార్టీ



కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. అనంతరం బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. పార్కులు, దేవాలయాలు, ఓపెన్ స్థలాలు వరుసగా కబ్జాలకు గురవుతున్నాయి. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా మున్సిపల్ కమిషనర్ సరస్వతి చర్యలు తీసుకోవడం లేదన్నారు. రంగారెడ్డి జిల్లాలో ఎక్కడా లేనంతగా అక్రమ కబ్జాలు బడంగ్‌పేట్ పరిధిలోనే జరుగుతున్నాయి. అధికారుల మౌనం కబ్జాదారులకు మద్దతుగా మారిందిని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అక్రమ నిర్మాణాలను కూల్చకపోతే హిందూ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతాం,మని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుర్మల్ గూడ మాజీ సర్పంచ్ బాలామణి బాబు, ఆలయ కమిటీ చైర్మన్ కీసరి విజయభాస్కర్ రెడ్డి, సభ్యులు ఎడ్ల శ్రీశైలం, అశోక్ గౌడ్, శంకరయ్య, భాస్కర్, ఎడ్ల శ్రీను, వెంకటేష్ గౌడ్, కొండల్ రెడ్డి, మాధవ రెడ్డి, సాయిబాబా, బీజేపీ ప్రధాన కార్యదర్శి ఎల్చల భాస్కర్ రెడ్డి, ఉపాధ్యక్షులు శశివర్ధన్ రెడ్డి, సంతోష్, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, వేణుగోపాల్, ప్రవీణ్, ప్రభాకర్, కన్నా శివారెడ్డి మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సిర్లీ హిల్స్ వైకుంఠ దామాల అభివృద్ధి పనులకు శ్రీకారం

**"సబితా ఇంద్రారెడ్డి ఆదేశాలపై అధికారులు, కాంట్రాక్టర్ల చర్యలు ప్రారంభం"**



బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పెద్ద చెరువు పక్కన ఉన్న సిర్లీ హిల్స్ వైకుంఠ దామం అభివృద్ధి పనులు మళ్లీ వేగం అందుకున్నాయి.

గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాలంలో అప్పటి మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక నిధులుగా రూ.1 కోటి మంజూరు చేయించగా, ఆ పనులు కొంతకాలంగా నిలిచిపోయి ఉన్నాయని, తెలుసుకొన స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వయంగా స్మశానవాటికను సందర్శించి, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లతో సమీక్ష జరిపారు. పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తిచేయాలని ఆమె స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

దీనికి అనుగుణంగా గురువారం అధికారులు, కాంట్రాక్టర్లు కలిసి వైకుంఠ దామం డెవలప్మెంట్ పనులలో భాగంగా సీసీ రోడ్డు సహా ఇతర నిర్మాణ పనులను ప్రారంభించారు.

# నీళ్లు నీల్... బిల్లు ఫుల్



**"ప్రజలు కోరేది కేవలం చుక్క నీరు మాత్రమే.." "కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి చుక్క కూడ విలాసంగా మారింది" "నీటి బిల్లులు వేలల్లో... కానీ చుక్క నీరు కూడా రాని బడంగ్‌పేట్ ప్రజల దుస్థితి" "వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలు నీటి కోసం ఆరాటం - అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ ఆగ్రహం"**

బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): నీళ్లు నిల్.. బిల్లు ఫుల్ అంటూ 14వ డివిజన్ వికర సెక్షన్ కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలు తీవ్రమైన నీటి సంక్షోభంలో చిక్కుకున్నారు. వర్షాకాలం మధ్యలో కూడ వారం రోజులకోసారి కూడ నీరు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

నీరు రాకపోయినా నీటి బిల్లులు మాత్రం 15 వేల నుండి 24 వేల రూపాయల వరకు వస్తుండటంతో కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నీళ్లు నిల్... బిల్లు ఫుల్!" అంటూ వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

తాగడానికి, స్నానం చేయడానికి, గిన్నెలు కడుక్కోవడానికి కూడా నీరు లేక, పక్కనే ఉన్న చెరువు నుండి కలుషిత నీరు తెచ్చుకుని వాడుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందిని పలువురు స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సమస్యను కాలనీ వాసులు బడంగ్‌పేట్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షుడు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించి ఆయన స్వయంగా కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బడంగ్‌పేట్ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీ ప్రజలు నీటికి నానా ఇబ్బందులు పడుతుంటే స్థానిక ఎమ్మెల్యే ఎక్కడున్నారని,

మీరు చెప్పే అభివృద్ధి ఇదేనా..? అని అన్నారు. 14వ డివిజన్‌లోని వీకర్ సెక్షన్ ప్రజలు మనుషులు కారా.. వీరి సమస్యలు తీర్చరా అని సూటిగా ప్రశ్నించారు.

ప్రజల సమస్యలను పట్టించుకోని అధికారుల నిర్లక్ష్యంపై బీజేపీ తీవ్రంగా స్పందించింది.

ప్రజలకు తాగునీరు అందించలేని మున్సిపల్ కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకోకపోతే కాలనీ వాసులతో కలిసి బీజేపీ నాయకులతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుంది, అని హెచ్చరించారు.

ప్రజలు కోరేది కేవలం చుక్క నీరు మాత్రమే... కానీ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రతి చుక్క కూడా విలాసంగా మారిందిని అన్నారు.

ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు కిరణ్, రాజ్, రోహిత్ అలాగే కాలనీవాసులు పాల్గొన్నారు.

## 18న జరిగే బీసీ జెఏసి రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయండి

**బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్**



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( అక్టోబర్ 16) :ఈ నెల 18న జరిగే బీసీ జెఏసి రాష్ట్ర బంద్ ను ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని బీసీ న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ దుగుంట్ల శ్రీధర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిజెపి రెండు జాతీయ పార్టీలు బీసీ లపై కుట్రపన్నాయని, బీసీ వర్గానికి చెందిన ప్రతి ఒక్కరు రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక్కటై బీసీ జెండా పట్టి ఉద్యమం చేయాలన్నారు. అదే విధంగా బీసీలపై అక్రమాలకు పాల్పడే బీసీ వ్యతిరేకుల ఇళ్లు ముట్టడించటానికి కూడ వెనుకాడబోమని ఆయన హెచ్చరించారు.

## ఆర్థిక సహాయం అందించిన దయ్యాల శ్రీకాంత్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( అక్టోబర్ 16): సేవా కార్యక్రమాలు చేయడానికి అనేక మార్గాలు కల్పించుకోవచ్చు. ఆపదలో ఉన్నామంటే నేనున్నానని అండగా నిలబడే వ్యక్తిలు నేటి సమాజంలో అరుదు. మండలంలోని బేగంపేట్ గ్రామానికి చెందిన దంతోజు లక్ష్మమ్మ గురువారం ఉదయం 5 గంటలకు అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న సీనియర్ రాజకీయ నాయకులు దయ్యాల శ్రీకాంత్ బాధిత కుటుంబానికి 10 వేల రూపాయలు అందించి సేవా గుణాన్ని చాటుకున్నారు. శ్రీకాంత్ గ్రామంలో కులమతాలకతీంగా చనిపోయిన బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం కొనసాగిస్తున్నారు. తమ పరిస్థితులను తెలుసుకుని తనవంతు సహాయం అందించిన శ్రీకాంత్‌కు స్వర్గీయ లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ బంద్‌ను విజయవంతం చేయండి

కేశంపేట, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ బీసీ సంఘాలు ఈ నెల 18న చేపట్టిన బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని మండల బీసీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, సంబండ వర్గాలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంఘం నాయకులు మామిడి యాదయ్యగౌడ్, లెంకపోతుల కుమార్‌గౌడ్, దేవేందర్‌లు కోరారు.

## జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జింకల భాస్కర్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): మాడ్గుల మండల కేంద్రానికి చెందిన రేవంత్‌మిత్రమండలి జిల్లా అధ్యక్షులు జింకల భాస్కర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈమేరకు గురువారం సుద్ధపల్లి మాజీ సర్పంచ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గ్యార నర్సింహ్మాతో కలిసి రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ నగారిగారి ప్రీతం, జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ అధ్యక్షులు పండి పెంటయ్యలు తనకు నియామక పత్రం అంద జేసినట్లు జింకల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తిస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను అర్హులైన ఎస్సీలందరికి అందేలా పార్టీ అధిష్టానం ద్వారా కృషి చేస్తానన్నారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీసెల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనకు అవకాశం కల్పించిన కాంగ్రెస్ అధినాయకులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భాస్కర్ వివరించారు.

# మద్యం షాపుల టెండర్లకు భారీ స్పందన

**● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో రెండు యూనిట్లకు కలిపి 3,150 దరఖాస్తులు**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (అక్టోబర్, 16) :**
మద్యం షాపుల టెండర్ల దరఖాస్తు ప్రక్రియ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఉత్సాహంగా సాగుతోంది. జిల్లాలోని మేడ్చల్ యూనిట్ మరియు మల్కాజిగిరి యూనిట్ పరిధిలోని వైన్ షాపుల కోసం వ్యాపారులు, ఇతర రాష్ట్రాల ఆసక్తిగల వ్యక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. గురువారం సాయంత్రం వరకు ఈ రెండు యూనిట్లకు కలిపి మొత్తం 3,150 దరఖాస్తులు అందాయి.

సెప్టెంబర్ 26న ప్రారంభమైన టెండర్ల దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలతో ముగియనుంది. గడువు సమీపిస్తున్న నేపథ్యంలో చివరి రోజుల్లో మరిన్ని దరఖాస్తులు చేరే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జిల్లాలోని మేడ్చల్ యూనిట్‌లో మొత్తం 118 దుకాణాలు, మల్కాజిగిరి యూనిట్‌లో 88 దుకాణాలు టెండర్లకు ప్రకటించబడ్డాయి. ఈ రెండు యూనిట్లకు దరఖాస్తుల స్వీకరణ వేగంగా కొనసాగుతోంది. జిల్లాలో మొదటి దరఖాస్తు కేంద్రం పీర్జాదిగూడ పళని ఫంక్షన్ హాల్ కాగా, రెండవ కేంద్రం హైదరాబాద్ నాంపల్లి కమిషనర్ కార్యాలయంగా అధికారులు ఏర్పాటు చేశారు. టెండర్లలో పాల్గొనదలచిన వారు ముందుగానే రూ.3 లక్షల డీడీ చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేడ్చల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎస్.కె. ఫయాజుద్దీన్, మల్కాజిగిరి ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ లు పేర్కొంటూ, "టెండర్లపై రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరితమైన స్పందన వస్తోంది. గడువు సమీపిస్తున్నందున చివరి రెండు రోజుల్లో అత్యధిక దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది" అని పేర్కొన్నారు. అబ్కారీ శాఖ ప్రకారం, రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం (A4) షాపుల టెండర్ల ప్రక్రియ కొనసాగుతోంది. రిజర్వేషన్లు గౌడులు, ఎస్సీలు, ఎస్టీలకు వర్తిస్తాయి. రిజర్వ్ షాపుల అభ్యర్థులు తమ కుల ధృవపత్రాలను నవంబర్ 15, 2025లోపు సమర్పించవచ్చు.

# ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలు

**● శామీర్ పేటలో సబ్ రిజిస్ట్రార్, వివాహాధికారుల కార్యాలయ భవన ప్రారంభం ● కలెక్టర్ మను చౌదరి, కమిషనర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతులమీదుగా ప్రారంభం**



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (అక్టోబర్, 16):**
మేడ్చల్ జిల్లాలో ప్రజలకు రిజిస్ట్రేషన్ సేవలను మరింత సులభతరం చేయాలనే ఉద్దేశ్యంతో నిర్మించిన శామీర్ పేట్ సబ్ రిజిస్ట్రార్ మరియు వివాహాధికారుల కార్యాలయ భవనాన్ని గురువారం రోజున ఘనంగా ప్రారంభించారు.

రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖ కమిషనర్, ఇన్‌స్పెక్టర్ జనరల్ రాజీవ్ గాంధీ హనుమంతు, జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి పాల్గొని భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్ శాఖ జాయింట్ ఐటి మధుసూదన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు.

అనంతరం అధికారులు కార్యాలయ భవనంలోని విభాగాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు ఆధునిక సౌకర్యాలతో కార్యాలయాన్ని ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, జిల్లా రిజిస్ట్రార్ అధికారి అశోక్, తహశీల్దార్ యాదగిరి రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.






# సంస్కృతి, సంప్రదాయాల నిలయాలుగా దేవాలయాలు : మలిపెద్ది సుధీర్ రెడ్డి

## ప్రతాప్ సింగారంలో వైభవంగా శ్రీ కంఠమహేశ్వర దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16) : పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతాప్ సింగారంలో నూతనంగా నిర్మించిన శ్రీ కంఠమహేశ్వర దేవాలయంలో గురువారం విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ దేవాలయాలు మన సంస్కృతి, సంప్రదాయాల నిలయాలుగా నిలుస్తాయని అన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని పెంపొందించుకోవాలని, ప్రతిరోజూ కొంత సమయాన్ని దైవచింతనకు కేటాయిస్తే మానసిక ప్రశాంతత కలుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్‌సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ శివకుమార్, మాజీ సర్పంచ్ వంగూరి శివశంకర్, మాజీ ఉపసర్పంచ్ అబేదాబేగం, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బద్ధం కుమార్, ప్రభాకర్ గౌడ్, బొక్క ప్రభాకర్ రెడ్డి, నత్తి కృష్ణ, బాలరాజ్, విజయ్ కుమార్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.



# కలెక్టర్ ఆదేశాలతో ఇసుక రీచ్‌లను పరిశీలించిన అధికారుల బృందం...

**● పూర్తి నివేదిక కలెక్టర్‌కు అందజేస్తాం : డీపీఓ జయసుధ**



**యాలాల, మేజర్ న్యూస్(అక్టోబర్ 16):** ఇసుక అక్రమ రవాణాపై అందిన ఫిర్యాదుల మేరకు కలెక్టర్ ప్రతీక్ జైన్ స్పందించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాలని డీపీఓ జయసుధను ఆదేశించారు. ఈ మేరకు గురువారం యాలాల తహశీల్దార్ వెంకటస్వామి, ఎంపీడీఓ పుష్పలీల, ఎంపీఓ యాదయ్య, రవికుమార్, ప్రభాకర్ రావు,ఏఈ ఆర్డబ్ల్యూఎస్,భానుప్రకాష్,ఏఈ ఇరిగేషన్ నిర్మల, మైన్స్ ఇన్స్పెక్టర్ ఆర్ఐ వేణు కొకట్ సుధాకర్,పంచాయతీ కార్యదర్శు లు సుధాకర్ తారకచారి,నరహరి,సంగెంకుర్దు జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.మైన్స్ జియాలజిస్ట్ రవికుమార్,ఇరిగేషన్ ఏఈ కలిసి మండల పరిధిలోని గ్రామలో కలిసి డీపీఓ జయసుధ మాట్లాడుతూ..వాగుల్లో ఇసుక రీచ్లను అక్రమ రవాణాపై వివరాలు సేకరించారు.పూర్తి నివేదిక జిల్లా కలెక్టర్ కు అందజేస్తామని డీపీఓ జయసుధ అన్నారు.



# సిపిఆర్‌పై అవగాహన కలిగి ఉండాలి

**మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్**



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న 108 సిబ్బంది

**కుల్కచర్ల, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16)**
సీపీఆర్‌పై అందరికీ అవగాహన కలిగి ఉండాలని మండల వైద్యాధికారి కిరణ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ విద్యార్థులకు 108 సర్వీస్ సిబ్బంది ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...అకస్మాత్తుగా కార్డియాక్ అరెస్టు అయినప్పుడు సీపీఆర్ చేసి ప్రమాదం నుంచి కాపాడగలుగుతామన్నారు.

కార్డియాక్ అరెస్టు అయితే 108 అంబులెన్స్‌కు సమాచారమిస్తూనే వాహనం వచ్చే వరకు సీపీఆర్ చేస్తూ ఊపిరి అందిస్తే ప్రాణాలను కాపాడవచ్చున్నారు. గుండె అకస్మాత్తుగా కొట్టుకోవడం ఆగిపోయినప్పుడు, మెదడు ఇతర ముఖ్యమైన అవయవాలకు రక్తప్రసరణకు అంతరాయం ఏర్పడిన వెంటనే సహాయం అందించకపోతే మెదడు దెబ్బతినడం, నిమిషాల్లో మరణం సంభవిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 108 వికారాబాద్ జిల్లా కోఆర్డినేటర్ అబ్దుల్ రహీం, ఈఎంటి చంద్రశేఖర్, వినోద్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



# మీర్ పేట్ కార్పొరేషన్లో పలు ప్రజాప్రయోజన కార్యక్రమాలు

"భిక్షాటన సర్వే, పోషణ-%2025, అంగీకార, ప్రధాన్ మంత్రి అవాస్ యోజన అవగాహన కార్యక్రమాలు"






బాలాపూర్, మేజర్ న్యూస్ (అక్టోబర్ 16): మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గురువారం పలు ప్రజా ప్రయోజన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. వాటిలో భిక్షాటన సర్వే పోషణ%-%2025, అంగీకార, అలాగే ప్రధాన్ మంత్రి అవాస్ యోజన (పీ ఎం ఏ వై) పథకం పై అవగాహన కార్యక్రమాలు ప్రధానంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఏ. నాగమణి, టీ ఎం సి ఇన్‌ఛార్జ్, వార్డు అధికారులు, ఆర్ పి ఎస్, టీ ఎల్ఎఫ్ అబ్జర్వర్స్, ఎస్ ఎల్ ఎఫ్ అబ్జర్వర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ తో పలువురు అధికారులు మాట్లాడుతూ...ప్రజలలో ప్రభుత్వ పథకాలపై అవగాహన పెంపొందించడంతో పాటు భిక్షాటన నిర్మూలన, పోషణ, ఆరోగ్య పరిరక్షణ, మరియు పేద కుటుంబాలకు గృహ సౌకర్యాల కల్పనపై అధికారులు సూచనలు ఇచ్చారు. అధికారుల సమన్వయంతో ఈ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించబడ్డాయని వారు తెలిపారు.

## అలై బలై కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :అలై బలై వంటి కార్యక్రమాలతో అన్ని వర్గాల వారిని ఆహ్వానించి సత్కరించడం అభినందనీయమని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలై బలై కార్యక్రమంలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాములు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎరుకల సంఘం ఆత్మగౌరవ భవనంలో మాధవరం కృష్ణారావు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎరుకల కులస్తుల కోసం ఆత్మగౌరవ భవనం నిర్మించుకునేందుకు భూమిని కేటాయించడంతో పాటు భవన్ నిర్మాణానికి సహకారం అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న లంకల దీపక్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బీ-ఫారం అందజేసిన తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, జూబ్లీహిల్స్/ మేజర్ న్యూస్

# మాడ్గుల పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మహేశ్వరం డిసిపి

ఏసిపి రాజుతో కలిసి పోలీస్‌స్టేషన్ రికార్డులు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు





మాడ్గుల, మేజర్‌న్యూస్ (అక్టోబర్ 16): మాడ్గుల మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఇబ్రహీంపట్నం ఏసిపి రాజుతో కలిసి మహేశ్వరం డిసిపి సునితారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ రికార్డులు పరిశీలించి పెండింగ్ కేసులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థలు, మహిళా భద్రతా చర్యలు, స్టేషన్ పరిశుభ్రత వంటి అంశాలను సమీక్షించారు. అనంతరం సిబ్బందికి క్రమశిక్షణ, వేషధారణ, హాజరు, ఆయుధాల సంరక్షణ, వాహనాల వినియోగం, ప్రజలతో పోలీసుల వ్యవహార పద్ధతులపై పలు సూచనలు చేశారు. మహిళలు, చిన్నారుల భద్రత పట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. డిసిపి, ఏసిపి సందర్శన సమయంలో సి.ఐ వేణుగోపాల్, ఎస్.ఐ నాగరాజుగౌడ్, రాఘవేందర్‌గౌడ్, కానిస్టేబుళ్ళు తదితరులున్నారు.

# నర్సింహ్మారావునగర్ - సామనగర్ రహదారిలో పొంగి పొర్లుతున్న మురుగు నీరు

▶▶ తీవ్ర ఇబ్బందుల్లో వాహనదారులు - చోద్యం చూస్తున్న అధికారులు

▶▶ సమస్యను పరిష్కరించాలంటున్న సిపిఎం నాయకులు, కాలనీ వాసులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని శారదానగర్ నర్సింహ్మారావునగర్ కాలనీ నుండి సామ నగర్ చౌరస్తా కు వెళ్లే రహదారి పూర్తి మురుగునీటి మయంగా తయారయింది. గత నెల రోజులుగా డ్రైనేజీ పొంగి పొర్లి ప్రధాన రహదారిపై మురుగు నీరు పారతున్నా కూడా సంబందిత అదికారులు పట్టించుకోవడం లేదని, మురుగునీటి సమస్య మూలంగా వాహనదారులు, పాదాచారులు, ముఖ్యంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కాలనీ వాసులు, సిపిఎం నాయకులు వెల్లడించారు. ప్రజా సమస్యల పరిశీలనలో భాగంగా శారదానగర్‌లో పర్యటించిన సిపిఎం నాయకులు సమస్యను జిహెచ్ఎమ్‌సి అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనదారులు రాకపోకలు సాగిస్తారని ముఖ్యంగా ఈ ప్రాంతంలో పలు కార్పోరేట్ పాఠశాలలు, కళాశాలలు ఉన్నాయని మురుగునీటి ప్రవాహంలోనే విద్యార్థులు రాకపోకవలు సాగించాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ విషయంపై సంబందిత జిహెచ్ఎమ్‌సి అధికారులు దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కీసరి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల నుంచి ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సర్వే కార్యక్రమంలో సిపిఎం నాయకులు కృష్ణయ్య, శాఖ కార్యదర్శులు కొత్త గణేష్ గౌడ్, ముషం నరహరి, సామానగర్ కార్యదర్శి బిట్ల మూర్తి, పబ్బు సత్యనారాయణ, ఏ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## 18న తేదీన రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలి

▶▶ పాలకులకు కోర్టులకు బిసిలు కనిపించడం లేదు

▶▶ బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈనెల 18వ తేదీన బిసి జెఎసి పిలుపుమేరకు బిసి కులాల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర బంద్‌ను విజయవంతం చేయాలని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్‌యాదవ్ కోరారు. రాజకీయ పార్టీలకు, పాలకులకు, కోర్టులకు బిసిలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. 7 దశాబ్దాల నుంచి అగ్రవర్ణ రాజకీయ పార్టీలన్ని బిసిలను ఓట్ల కోసమే వాడుకున్నారు తప్ప బిసిల బాగోగులు పట్టించుకోలేదన్నారు. దేశ, రాష్ట్ర సంపదను సృష్టించే బిసి ప్రజలకు న్యాయస్థానాలలో న్యాయం దొరకవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బిసిలను మోసం చేస్తుందని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి కి బిసిలు కనిపించకపోవడం భాదాకరమన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే వరకు బిసి జన చైతన్య వేదిక, 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధన సమితి, మండల్ ఆర్మీ, హిందూ కులాల ఐక్య వేదిక, బిసి సంఘాలు, బిసి కుల సంఘాల ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన పోరాటం కొనసాగిస్తామన్నారు.

# అమరరాజా బెట్టర్ వే అవార్డ్స్' మూడవ ఎడిషన్ ప్రారంభం

జూబ్లీహిల్స్ మేజర్ న్యూస్: 2 బిలియన్ డాలర్ల గ్లోబల్ సమూహంగా ఎదిగిన అమరరాజా గ్రూప్, 'ది అమరరాజా బెట్టర్ వే అవార్డ్స్' మూడవ ఎడిషన్‌ను ప్రారంభించింది. గ్రామీణ సమాజాల అభివృద్ధికి వినూత్న ఆవిష్కరణల ద్వారా విశేష కృషి చేసిన వ్యక్తులు మరియు సంస్థలను గుర్తించి, ప్రోత్సహించడమే ఈ అవార్డుల ఉద్దేశ్యం. దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల వ్యక్తులు మరియు సంస్థలకు మద్దతుగా రూపొందించిన ఈ అవార్డులు, "మరింత మందికి మెరుగైన అవకాశాలు అందించడం" అనే గ్రూప్ స్థిరమైన లక్ష్యాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ అవార్డులు మూడు విభాగాల్లో ఇవ్వబడతాయి ు ప్రతి విభాగానికి రూ.3 లక్షల నగదు బహుమతితో అమరరాజా బెట్టర్ వే అవార్డు ఫర్ ఉమెన్ ఎంప్లాయ్మెంట్,అమరరాజా బెట్టర్ వే అవార్డు ఫర్ రూరల్ ఇన్‌కమ్ జనరేషన్, అమరరాజా బెట్టర్ వే అవార్డు ఫర్ బెస్ట్ అగ్రి-బేస్డ్ బిజినెస్, పట్టణ వ్యాపారవేత్తలతో పోలిస్తే, గ్రామీణ వ్యాపారవేత్తలు అనేక సవాళ్లు ఎదుర్కొంటారు. వారిలో 85% మంది ఫస్ట్-జనరేషన్ ఎంటర్‌ప్రెన్యూర్స్ కాగా, వనరుల కొరత, మార్గదర్శకత లోపం వంటివి ప్రధాన అడ్డంకులుగా ఉన్నాయి. అయినప్పటికీ, వారు సృజనాత్మకతను ప్రదర్శించి, గ్రామీణ ఆర్థిక వృద్ధి, ఉపాధి సృష్టి, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## అయ్యప్ప స్వామి పూజలో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు పవన్ కుమార్ గౌడ్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: అశ్లేష్ నక్షత్రంను పురస్కరించుకొని గురు వారం అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన నాగరాజు పూజల్లో పాల్గొన్న లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రవి, కృష్ణ ప్రసాద్ బీఆర్ ఎస్ నాయకులు మిట్టపల్లి బాబు రావు, అశోక్ గురు స్వామి, రవీందర్ సాగర్, అశ్విన్‌లు పాల్గొన్నారు.